

# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

ఏప్రిల్ 2014



సంపుటి : 20 **231** సంచిక : 4


# సనాతన ధర్మమార్గమైన హిందూమతాన్నొక మతమనుకోవలదు!

## కాషాయమనకండి సుమా! కళ్లుపోతాయ్! మువ్వనెల జాతీయపతాకంలోని పైరంగు కాషాయం!!

అందర్నీ అన్ని మతాలవారినీ తన వొడిలో చేర్చుకున్న భారతదేశమును భారత దేశంగా పిలవడం ఎప్పుడో మరచిపోయాం. హిందూ దేశమని కూడా పిలువడం లేదు. ప్రపంచములో క్రైస్తవ మత దేశాలున్నాయ్. ముస్లిం మత దేశాలున్నాయ్. అన్యమతాలకు కూడా దేశాలున్నాయ్. హిందూమతానికి ఉన్నవి నేపాల్, హిందూ దేశములు రెండే! నేపాల్ని కమ్యూనిస్టులు ఇతర భారతేతి పక్షాలు సెక్యులర్ అంటూ హిందూ పతాకాన్ని పీకిపారేశారు. ఇక హిందువులకున్నది ఒక్క హిందూదేశమొక్కటే. ఈ దేశంకూడా 'ఇండియా' అనే ఎంగిలి పేరు తెచ్చుకున్నది. అన్యదేశ బీజ పాలనంతో కాషాయమని నిందిస్తూ హిందూమతాన్ని 'భారత్'నుంచీ త్రోసెయ్యాలని కంకణం కట్టుకున్నది. హిందూ దేశబీజాన్ని తుదముట్టిస్తే, హిందూ దేశములోని ముస్లిములకూ, శిఖ్ఖులకు, యితర చిన్న మతస్థులకూ రక్షణ ఉండదు. క్రైస్తవంగా మారిపోతుంది. ఇప్పటికే పశ్చిమ దేశాల్లోని కొందరు క్రైస్తవ పెద్దలు భారీగా ధన నిధులను భారతదేశంలోకి పంపిస్తూ, వారి మతాన్ని బలోపేతం చేస్తున్నారు. భారతదేశంలో పుట్టిన బౌద్ధమతాన్ని యితర దేశాలకు త్రోసిన వేసిన 'మనం' అన్యమతమైన క్రైస్తవాన్ని వొంటినిండా పులుముకోవడానికి సిద్ధంగా ఉన్నాం. ఇందిరా గాంధీ హత్య నేరంతో శిఖ్ఖులను ఊచకోతపెట్టాం. ఆమె కాలంలోనే శిఖ్ఖుల ఆరాధనా స్థలమైన అమృతసర్ స్వర్ణాలయంలోనికి సైన్యాన్ని పంపాం. కాశ్మీర్‌లో హిందూ పాకిస్థాన్ సైన్యాల పోరాటంతో కాశ్మీర్‌లోని హిందూ వాసులైనవారందరూ మూటలు చంకన పెట్టుకుని, గృహాలను విడిచి ఫలాయనం చిత్తం గ్రహించారు. అక్కడ ఉన్న పాలకులూ, పాలితులు ముస్లిములే!

భారత్‌కు రక్షణగా ఉన్న హిమాలయముల్లో చైనీయుల బెడద ఉన్నా, అక్కడున్న హిమపర్వత హిందూ క్షేత్రాలలోకి (మానసరోవరం, కైలాసం ఇత్యాది క్షేత్రాలు) పాదం మోపాలంటే చైనా ప్రభుత్వ అనుమతిని పొందాలి. కైలాసనాథుడైన పరమ శివుడూ, ముందుగా ఉన్న నందీశ్వరుడూ, యమధర్మరాజూ మరోవైపున ఉన్న అలకానదీ, మందాకినీ, గంగానదులేవీ కరుణించడం లేదు. సింధూనది అన్య ప్రాంతంలో ప్రవహించడంతో తద్వారా ఏర్పడినసింధూ నాగరికత మృగ్యమైపోయింది.

ప్రస్తుత భారత ప్రభుత్వం (యు.పి.యే అనను- అందరూ బాధ్యులే!) హిందూత్వంపై ఇనుపపాదం మోపింది. 200 సం॥మ్ములు దాస్యంలో బ్రతికిన హిందూదేశస్థులీ పెను ప్రమాదాన్ని గ్రహించడం లేదు.

### శ్రీరామరక్షా సిద్ధిరస్తు!

**ముస్లిములకు పాదుషాలకూ సకల భారతీయుల**
**రక్షకుడవై సకల 'ధర్మరాజ్యం'గా నేలిన సీతారామా!**
**నీ బంటు హనుమంతునితో కూడి రావయ్యా**
**కలియుగ రాక్షసులు నంతము చేయుమయ్యా!**

భారత కాంగ్రెసును స్థాపించినది బ్రిటిషు వనిత. భారతదేశంలోని కుష్టువ్యాధి గ్రస్థులందరికీ సేవలు చేసిన మదర్‌థెరిస్సా విదేశవనిత. జర్మనీ వెళ్ళి భారత పతాకాన్ని ఎగురవేసినది పార్శీ వనిత. ఇందిరాగాంధీ భర్త ఫిరోజ్‌గాంధీ తన మామను పార్లమెంటులో నిలదీసి భారతరాజ్యాంగాన్ని కాపాడాడు. ఇందిరా గాంధీ, ఆమె తనయుడు రాజీవ్‌గాంధీలిరువురూ భారతీయతనుగానీ, చిరునామానుగానీ, చెరప లేదు. నిజానికి వారు గాంధీవంశస్థులు కానేకారు. ఆమె పెద్దకోడలు దేశాధ్యక్షులూ, దేశ ప్రధానులకన్నా పార్లమెంటుకన్నా అత్యున్నత అధిష్టానదేవతయి, సనాతన ధర్మాలను కదలించాలని చూస్తూండడం అత్యంత విచారకరంగా ఉన్నది. ఆమె దేహచ్ఛాయలో ఉన్న తెల్లదనం అంతఃకరణలో లేదు. ఎవరూ ఈ సత్యాన్ని గ్రహించక పోవడం, భవిష్యత్తరాల వారికి ఆపాదింపబడే శాపం.

ఈ శాపోపశమానాన్ని కల్గించడానికి అశోకచక్రవర్తో, ఛత్రపతి శివాజీయో, సమర్థ రామదాసో, ఆదిశంకర భగవత్పాదులో, స్వామి వివేకానందులో తిరిగి పుట్టాలి. వెయ్యికి ఒక్కడైనా యువకుడు మేలుకోవాలి.

ప్రస్తుతమున్న బి.జె.పి.కి ఒక విధానం లేకపోవడం, సమయానుకూల రాజకీయం భారతదేశానికి ఏ మేలునూ చేయలేదన్నట్లు తెలుస్తూన్నది. భారత స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 565 స్వదేశీ సంస్థానములొకటి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేలుడుయైనా స్వర్గం నుంచి వస్తాడా! బుద్ధుడిక తిరిగిరాడు. భగవంతుడు పూర్తిభ్రష్టుత్వం పట్టితే తక్క అవతరించడు. ఎవరుతో చెప్పుకోవాలి. ఎవరు దిక్కు? సమైక్య భారత దేశంగా ఉన్న దేశాన్ని భాషా రాష్ట్రపరంగా విభజించిన ఆంధ్రప్రజలను వేడుకోవాలా? భారతదేశపు గుండెకోతకు ఎవరు బాధ్యులని నిందించగలను. ఇటీవల కాంగ్రెసు, బిజెపి తెలుగుదేశం పార్టీల అహరహకృషితో, రెండుగా చీల్చబడిన అమాయక రాష్ట్ర ప్రజలతో చెప్పుకోనా! ప్రజలు విశ్వసించిన సిగ్గూయెగ్గూలేని నాయకులకు చెప్పనా? అసలు భాషా రాష్ట్రంగా విభజించడమే తప్పుయని ఒప్పుగ చెప్పిన భగవాన్ శ్రీ సత్యసాయితో చెప్పనా? సాయిరాం నామస్మరణను ఊతంగా చేసుకుని బయల్దేరిన అధర్మాచార్యులకు, కుహనా పీఠాచార్యులకు చెప్పనా? సనాతన ధర్మమే ఉత్తమ ధర్మమని విశ్వసిస్తున్న వారున్నారని చెప్పనా? పొరుగు లెవరితో కలహములు లేకుంటే చాలునని చెబుతాను. అన్యదేశమేదీ మనల్ని దోచుకోకుంటే చాలు బలమిచ్చినంత మేలని చెబుతాను! భజనలూ, విభజనలూ మానండని చెబుతాను. కొత్త రక్తంగల వారు రావాలని విన్నవిస్తాను.



**సర్వేజనాస్సుఖినో భవన్తు,**
**ధర్మోరక్షతి రక్షితః యతో ధర్మస్తతో జయః**

బుధజన విధేయుడు

**- గోటేటి శ్రీరామారావు**


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



కంచి పరమాచార్య, అపర శంకరులు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాముల వారి ఆశీస్సులూ, వారు కుంభకోణంలోని సంస్కృత మహాసభల ప్రత్యేక గ్రంథ సంచిక ప్రసాదించి ఆశీర్వదించడంతో ఈ భాషా సంస్కృతీపరమైన 'ప్రముఖాంధ్ర' మానస పత్రిక బలపడింది. వారు భౌతికంగా లేకపోయిననూ వారి ఆశీస్సులు నా మనఃఫలకంపై నిలిచి ఉన్నాయ్. 'గోటేటి' వంశీకులంటే వారికి  అత్యంతమైన ప్రీతి.

**నమో శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర**
**సరస్వతీ స్వామీ నమో నమః**





జయ నామ సంవత్సరమా!
దిగ్వి'జయీ'భవా! క్రొత్త నేతలనెన్నుకో!
యువతను మేలుకొనే రాజకీయ
నిర్దేశము చేసే శక్తిని ప్రసాదించు!
భారతీయ యువత భవితను తీర్చిదిద్దే
స్థైర్య ధైర్యాన్ని పుంజుకోవాలి!
జాతీయ భావం లేనివారు
జనక్రూరులని తెలుసుకోవాలి!

# శ్రీవారి సహస్రకలశాభిషేక సేవ - కమనీయ సేవ!
# 98 లక్షలు ఖర్చు పెట్టారు - సెట్‌వేసి చిత్రీకరించారు




ఒకసారి నేనూ, నా భార్యా పిల్లలతో సహస్రకలశాభిషేకం చేయించాం. అదీ 'జయ విజయుల నంటిపెట్టుకు ఉన్న మండపంలో జరిగింది. తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామికి జరిగే నిత్యవార సేవలను శ్రీ వెంకటేశ్వర భక్తిఛానెల్ వారు చూపిస్తున్నారు. అలిపిరి సమీపంలో 98 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన తిరుమల ఆలయాన్ని పోలిన సెట్‌లో సహస్రకలశాభిషేకం సేవను చిత్రీకరించి చూపిస్తున్నారు.

**కాకినాడలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వ్యాఖ్యానంతో ఏడు రోజులు జరిగిన ఏడుకొండుల వాని వైభవోత్సవములు వర్ణనకు అతీతములు!!**

తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామికి జరిగే సేవలను దిగువ, మధ్య తరగతి పేద వర్గాలకు చెందిన భక్తులు వీక్షించే అవకాశములు లేవు. సేవాటికెట్లు పరిమిత సంఖ్యలోనే ఉంటాయ్. సిఫారసు ఉంటేకాని అవి లభించవు. చాలామంది ఈ సేవలను చూడాలనుకునే ప్రయత్నం అసాధ్యం. వారందరికీ శ్రీవారి సేవలను చూపించడానికి శ్రీవేంకటేశ్వర భక్తిఛానెల్ రంగంలోకి దిగింది. తిరుమల ఆలయంలో ఈ సేవలను చిత్రీకరించడం జరుగదు కాబట్టి అలిపిరి సమీపంలో ప్రముఖ కళాదర్శకుడు పేకేటి రంగ సారథ్యంలో 98 లక్షల రూపాయలు ఖర్చుచేసి అచ్చు శ్రీవారి ఆలయాన్ని పోలిన సెట్టింగులు వేసి, ఇక్కడ ఏర్పాటు చేసిన మూలవిరాట్‌కు తిరుమలలో జరిగే విధంగానే సేవలు నిర్వహించి వాటిని చిత్రీకరించి భక్తి ఛానెల్‌లో ప్రసారం చేస్తున్నారు. ఈ చిత్రీకరణపై చిన్నపాటి వివాదాలు తలెత్తగా, ఉన్నతాధికారులు వాటిని పరిష్కరించారు.

## ఏడుకొండల శ్రీనివాసా - ఏడేడు లోకాల ఏవేల్పుకూ సహస్ర కలశాభిషేకం నీకే జరుగుతున్నదయా!



# ప్రకృతి ఒడిలోని పట్టుబట్ట! యుగాది 'జయ "జయ"సిద్ధిరస్తు' అనుకుందాం

## -జనం వారి మనం మంచివైపు మారితే జయమే! కొత్త యువతరం వస్తే విజయమే-!!

## కొత్త రావాలి! పాతపోవాలి! ఉగాది కిది సందేశం కావాలి!



షడ్రుచ్యములు కోరే మానవుడా! 2014 సప్తసంఖ్యలోకి ప్రవేశిస్తున్నావ్! వివాహం నాటి సప్తపథాన్ని మననం చేసుకో! వసంత రుతువు ఆగమనమే యుగాది కాలపురుష తత్త్వం గురించి 'జయ'ముకూ అపజయముకూ నీవు కారణమవుతావు. కాల గమనంలో ఈ ఉగాది మజిలీ 28వ చతుర్యగు పరిభ్రమణంలో ఇది కలియుగం. క్రీస్తు తరువాత దాదాపు రెండువేల సంవత్సరాలకు పైగా గడచిపోయాయి. ఈ తెలుగు సంవత్సరాది 'శ్రీజయ' ఉగాది. ప్రభవ నుంచి అక్షయ వరకు ఉన్న అరవై సంవత్సరాలలో ఈ జయ నామ సంవత్సరమున్నది. ఈ 60 పేర్లు నారదుని సంతానం పేర్లని. పేరును బట్టి సంవత్సర స్వభావం ఆధారపడి ఉంటుందని పురాణాలు చెబుతున్నాయి. సౌలుసరి లెఖ్ఖలు పూర్తిచేసుకునే మార్చి 31న ఇప్పటి ఉగాది వచ్చింది.

మహాయుగాలు, మన్వంతరాల నుంచి తరతరాలు, సంవత్సరాల నుంచి కెరటాలుగా గల ఈ కాలసముద్రానికి ఆద్యంతరాలు చెప్పలేం. ఈ కాలాన్వేషణలో ప్రాచీన గ్రంథ భాండాగారాల చరిత్ర పుటలు తెరుద్దాం. శిలాజాల శరీరాలు ఒలుద్దాం. వృక్షకాండాలలో వలయాలు తిరిగిన కాలచక్రాలను అధ్యయనం చేద్దాం. ఇది కలియుగం. క్రీస్తు తరువాత రెండువేల సంవత్సరాలకు పైగా గడచిపోయాయి.

కనురెప్పపాటు అనాది కాలం నాటి కాలమానానికి తొలి ప్రమాణం. కనురెప్పల చలనకాలం నిమిషం లేదా లిప్త, నిమిషాలు గంటలుగా గంటలు రోజులుగా, రోజులు, వారాలు, పక్షాలుగా, పక్షాలు నెలలయ్యాయి. నెలలు అయనాలు, అయనాలు సంవత్సరాలు, సంవత్సరాలు యుగాలుగా కాలమానం చలామణీలో ఉంది. మూడు కొలతల వస్తువును మనిషి కన్ను చూడగలదు. కానీ ఈ విశాల విశ్వానికే కనిపించని నాలుగవ కొలత కాలం ఉన్నది. ఈ కాలాన్ని చూడగల శక్తిని మనిషికి ప్రకృతి ప్రసాదించలేదు.

సూర్యచంద్రుల ఆధారంగా మనిషి అలసట లేకుండా కాల స్వరూప విశ్లేషణ కొనసాగిస్తూనే ఉన్నాడు. మొదట రాత్రి, పగలు తర్వాత ప్రకృతిలోని మార్పులు, ప్రాతిపదికగా రాత్రింబవళ్ల, ఋతువులు విభజన జరిగింది. సూర్యునికారణంగా ఋతువులు మారుతున్నాయ్. సూర్యాది గ్రహనక్షత్రాల గమన విశేషాలు 'ఖగోళ విజ్ఞానం'. ఈ సుదూర గ్రహనక్షత్రాల నుంచి కనిపించకుండా ప్రసరించే వైశ్విక శక్తి కిరణాలు మనిషిపై చూపే ప్రభావాన్ని జ్యోతిష విజ్ఞానం పరిశీలించింది. ఈ రకంగా ఈ రెండు శాస్త్రాలు మనిషి చేతిలోని కాలం అనే నాణానికి బొమ్మ - బొరుసులయ్యాయి. భూమితో సంబంధాన్నీ బట్టి సూర్యగమనం ఆధారంగా సౌరమానం, చంద్రగతిని బట్టి చాంద్రమానాన్ని ఏర్పరిచారు. సూర్యుడు నెలలో ఏ రాశిలో ఉంటే ఆ నెలకి ఆ రాశి పేరు వస్తుంది. చంద్రుడు పూర్ణిమనాడు ఏ నక్షత్రం దగ్గర ఉంటే నెల ఆ నక్షత్రం పేరు వస్తుంది. చంద్రుడు చిత్తానక్షత్రం దగ్గర ఉంటే చైత్రమాసం. ఇది నెలలు, ఋతువుల సంక్రమణం

ఈ సంక్రమణంతోనే మళ్లీ మధు (చైత్ర) మాసం వచ్చింది. మల్లెపూల పరిమళం, వేపపూల వగరు వాసనలు, నవరసాల చెరకుతోటలు, చవులూరించే మామిడి రుచులు కన్నె నయగారాల, కోకిల పంచమస్వరం వసంతయామినికి స్వాగతగీతం పాడింది. ప్రతీ కదలిక ప్రతీ వస్తువు వసంత లాలిత్య పరిప్లావితం. దీన్నే ఉగాది అంటాం. ఈ రోజే బ్రహ్మ సృష్టి ప్రారంభం అయ్యింది. బ్రహ్మ సరస్వతి సహకారంతో ఈ చతుర్దశ భువన విశేషాన్ని కల్పించిన 'యుగ' ప్రారంభం యుగాది. వసంత ఋతువిన్యాస క్రమం ఆరంభమయ్యే రోజు. శరత్కాళలు విరిసే పవిత్రమైన రోజు.

## ఉగాది

వేదకాలంనాడు ధనిష్టమాసంతో కొత్త సంవత్సరం ప్రారంభించేవారు. రామాయణకాలంలో శిశిర ఋతువులో కొత్త సంవత్సరం ఆరంభమైనట్లు ఆధారాలున్నాయి. హేమంత ఋతువుతో కొత్త సంవత్సం ప్రారంభమవుతున్నట్లు అమరసింహుడు అమరకోశంలో రాశాడు. ఉగాది గణనలో మార్పులకు కారణం వేదకాలంలో మూడు ఋతువులను పాటించేవారు. ఒక్కొక్క ఋతువు కాలం నాలుగు మాసాలు. శతపథబ్రాహ్మణంలో ఈ వివరణం ఉంది.


ఒక్కొక్కరు ఒక్కో ఋతువులో ఈపని ప్రారంభించేవారు. అందుకే కొందరికి కొత్త సంవత్సరారంభం వసంతం అయ్యింది. మరికొందరికి హేమంతం. ఇంకొందరికి శిశిరం అయ్యాయి. క్రీస్తుశకం 5వ శతాబ్దివాడైన వరాహమిహురుడు ఈ వైరుధ్యాలను విశ్లేషించి లెక్కలు కట్టాడు. ప్రతీ సంవత్సరం చైత్రశుద్ధ పాడ్యమినాడు ఉగాదిగా పాటించాలని ఆయన సిద్ధాంతీకరించారు. 'మధుశ్చ మాధ్వశ్చ వాసంతికవ్రిత్' అంటే వసంతంలో క్రొత్త సంవత్సరం ప్రారంభమవుతుందని యజుర్వేదం వివరించింది. కాగా భాస్కరాచార్యుడు చైత్రశుద్ధ పాడ్యమినాడు సూర్యుడు లంకానగరం వద్ద అనగా సరిగా భూమధ్యరేఖ మీద ఉదయిస్తాడు. కనుక అదే సంవత్సరాదిగా పరిగణించాలని ఆయన ఖగోళ సంఘటనను ఉపపత్తిగా చూపాడు.

(పురాణపండ రంగనాథ్ వ్యాసం ఆధారం)

## రెక్కలు విరచబడ్డ భారతదేశం!

**- భాషారాష్ట్రాలుగా, భాషా రాష్ట్రాల్లో రెండుమూడు చీలికలుగా చీలుతూంది -**

**- ఇరు జాతీయపార్టీల్లోని ఎవరికీ వల్లభాయ్ పటేల్ని స్మరించే హక్కులేదు -**




ఒక్కటి కాదు, రెండు కాదు, 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశ సంపూర్ణ సమాఖ్య తొడిమిలోకి తెచ్చిన వల్లభాయ్ పటేల్ ఘనత ఎవరికున్నది? ఆనాటి కృష్ణమీనన్ నుంచీ ఈ నాటి రక్షణమంత్రి ఆంటోని వరకు చైనాకు దాస్యం పలికినవారే! బ్రహ్మ రాక్షసీ, భూతపిశాచీ నైజామును లొంగదీసి భారత్‌లో కలిపిన ఘనత వల్లభాయ్ బాయిదే! కరమ్‌చంద్ గాంధీ, జవహర్లాల్ నెహ్రూ గానీ దేశ విచ్ఛిన్నతకే దోహదపడ్డారు. చైనాభూతం గూర్చి వల్లభాయ్ పటేల్ యిచ్చిన సలహాలను నెహ్రూ కాలి మడమల క్రింద తొక్కిపెట్టాడు. పశ్చిమ, తూర్పు పాకి స్థాన్‌లుగా భారతదేశం రెండు రెక్కలను విడగొట్టారు. 565 సంస్థానములొక్కటిగా చేసిన పటేల్వంటి దేశనాయకుడొక్కడున్నా ప్రకాశం పంతులు, నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య వంటి ఒక్క నాయకుడన్నా ఆంధ్రప్రదేశ్ బలపడేది.

ఏ రోజున ఏ నాయకుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని అయోమయ దుస్థితి నేడున్నది. ఈ చింపిరి విస్తళ్లు వంటి నాయకులూ, వెర్రిబాగులైన ప్రజలతో దేశం ఎటుపయనిస్తుందో నన్న భయం అధికంగా ఉన్నది.

# అదిగో ద్వారక! ఆలమందలవిగో!

## పురాణము సత్యమే పలుకుతుంది!! శ్రీకృష్ణుని ద్వారకే నిదర్శనం! దర్శనీయం!!!





ద్వారక ఊరు చాలా చిన్నది. ద్వాపరయుగంలో ఈ నగరం ఎలా ఉందని పుస్తకాల్లో చదువుకున్నామో ఇప్పటికీ అచ్చం అలానే ఉంది. గుడిలో ఏడున్నర గంటలకి హారతి అని తెలియగానే హడావుడిగా వెడతాం. గుడి బయట గోడలు అందమైన చిత్రకళతో చూడముచ్చటగా ఉంటాయి. లోపలకి కెమెరాలు సెల్‌ఫోన్లు అనుమతించరు. క్యూలో నిలబడాలి. త్వరగా కృష్ణున్ని చూడాలన్న ఆత్రం పెరిగి, గబగబా పరుగులు తీస్తాం. నల్లని విగ్రహం, చారడేసి కళ్లు... చక్కని పంచెకట్టుతో ఉన్నమూర్తిని చూడగానే మనసు పులకిస్తుంది. ద్వారక దర్శించిన భక్తుని పులకింపు ఇది. ఆ రోజు భక్తుల రద్దీ ఎక్కువగా లేకపోవడంతో తనివితీరా స్వామిని చూడగలిగాం. ఈ ఆలయంలో మనవైపులా ప్రత్యేక దర్శనాలూ పూజలు అంటూ ఏవీ ఉండవు. అందరూ ఒకే వరుసలో రావాలి. అందరికీ ఒకే రకమైన పూజ. తులసీదళం ప్రసాదంగా ఇచ్చారు. ఇక ఆలయంలో ఎటు చూసిననూ ఎక్కువగా కృష్ణుని పరివారమే కనిపిస్తుంది.

ఈ ఆలయంలో కృష్ణునికి రోజుకు నాలుగుసార్లు హారతి ఇస్తారు. ఆ సమయానికి ఊళ్లో ఉన్నవాళ్ళంతా ఇక్కడికి చేరుకుంటారు. ఉదయం 6 గంటలకి బాలహారతి, 11 గంటలకి భోగహారతి, సాయంత్రం ఏడున్నరకు సంధ్యా హారతి, రాత్రి 9 గం॥కి శయన హారతి. ఈ నాలుగు హారతులులో విశేషం ఉన్నది. ఇక్కడున్న ధ్వజస్తంభంపై ఉన్న బట్టను రోజుకు మూడుసార్లు మారుస్తారు. ఇది భగవంతునికి వేసే వస్త్రంగా భావిస్తారు. ఈ వస్త్రం పొడవు 52 గజాలు, 27 నక్షత్రాలూ, 12 రాశులూ, 4 దిక్కులూ, 9 గ్రహాలు... వీటి మొత్తమే ఆ 52. ఇక్కడ స్వామికి 11 సార్లు నైవేద్యం సమర్పిస్తారు. పొద్దున్న హారతికి వెన్న, పంచదార కలిపి నైవేద్యంగా పెట్టి ప్రసాదంగా ఇస్తారు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది.

కృష్ణ కుచేలులు తిరిగిన స్థలం ఉంది. దాన్ని భేంట్ అని అంటారు. అంటే భేటీ సమావేశం అని అర్థం. ఇక్కడ కృష్ణుడూ సుధాముడూ ఇతర మిత్రబృందం అంతా కలిసి తిరిగిన ప్రదేశం. ఆ తరువాత రుక్మిణీ మాత ఆలయానికి వెళ్లాం. ఆ రోజు పౌర్ణమి కావడంతో అక్కడే ఉన్న రావిచెట్టు కింద చాలామంది దీపాలు వెలిగించారు. హారతి సమయానికి గుడిలో తెల్లని పరదా కట్టారు. దేవుని వస్త్రాలు తెలుపే. ధ్వజస్తంభంపై ఎగిరే జెండా రంగు తెలుపు. పూజారులూ, వారి పిల్లలూ వచ్చిన భక్తులు అందరూ తెలుపు రంగు వస్త్రాలు కట్టుకుని ఉంటారు. పూజారి చీర కట్టుకుని నగలు పెట్టుకుని గోపికలా తయారయ్యారు. ఆయన చుట్టూ అందరూ నృత్యం చేశారు. ఇవన్నీ చూస్తుంటే గోలోకంలో విహరిస్తున్నామన్న అనుభూతి కలిగింది.

యుగాల తేడాగానీ గాంధీజీ, కుచేలుడు పోర్‌బందర్‌లో జన్మించడం కాకతాళీయం. సుధాముడి ఇల్లు ఇప్పటికీ ఉంది. ఆ పక్కనే ఆయనకో ఆలయం నిర్మించారు. తరువాత హరసిద్ధిమాత ఆలయానికి వెళ్లాం. ఆపై బాలక్ తీర్థ్ చూశాం. కృష్ణుడు అవతారం చాలించే సమయంలో కూర్చున్న చెట్టు అక్కడ ఉంది. దాని కింద కృష్ణుడు కిరాతకుని విగ్రహాలు ఉన్నాయి. ఆ తరువాత త్రివేణీ సంగమం. భగవానుడు అవతారం చాలించిన స్థలం చేరుకున్నాం. దీన్నే దేహస్వర్గ తీర్థం అనీ అంటారు. ఇక్కడ హిరణ్, కపిల, సరస్వతీ నదులు సంగమంగా సముద్రంలో కలుస్తాయి. ఈ త్రివేణీ సంగముంలో పవిత్ర స్నానాలు చేసి కృష్ణుని నిష్క్రమణం తరవాత బలరాముడు కూడా పాముగా మారి గుహలోకి దూరి అదృశ్యమాయ్యరని చెబుతారు. దానినే దావుచీని గుహ అంటారు. ద్వారకా ఆలయ దర్శనం 5 వేల సంవత్సరాల వెనుకకు గొనిపోయింది. ●

ధర రూ. 200/- మాత్రమే

**ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు**

Fengshui Lucky Coins



ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణం సాధారణ నాణం వలె గుండ్రంగా వలయాకారంలో ఉండి మధ్యలో రంధ్రంతో ఉంటుంది. మధ్య రంధ్రం భూశక్తిని, నాణం యొక్క వలయం స్వర్గశక్తిని సూచిస్తుండగా ఆ నాణానికి కట్టబడియున్న ఎర్రరిబ్బన్ మానవశక్తిని సూచిస్తుంది. అంటే మానవ, స్వర్గ మరియు భూ శక్తులను ఐక్యం చేసి ఆ రెండు ప్రాంతాలందుగల సంపదను ఆకర్షించే అయస్కాంతంగా పనిచేస్తుంది ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు. ఈ నాణాలను బిల్‌బుక్, ఆర్డర్ బుక్, బ్యాంక్ పాస్‌బుక్, లాకర్, బీర్వా, గల్లాపెట్టె, కంప్యూటర్, బ్రీఫ్‌కేస్ మొదలైనవాటిల్లో ఉంచితే ఇక ఆ పెట్టిన చోట మనీ రొటేషన్ బాగుంటుంది అంటే ధనానికి కొరతే ఉండదు. మనీపర్సు, సూట్‌కేస్‌లో పెట్టుకుని మీతోపాటు నిరంతరం ఉంచుకుంటే ఎల్లవేళలా విజయం మీదే!

✍ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

**భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం**

**Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam**

Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

*T&C Apply

**Ph. : 044-24837505, 09840259871**

Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra



# శ్రీశ్రీశ్రీ దత్తవిజయానంద తీర్థస్వామివారి శుభాశీస్సులు

**అవధూత దత్తపీఠము, శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమము, దత్తనగర్, ఊటీరోడ్, మైసూరు - 570025**

**ది. 7.02.2014, మైసూరు**

గౌరవనీయులు, ప్రముఖాంధ్ర సంపాదకులు శ్రీ గోటేటి శ్రీరామారావుగారికి నమస్కారములు,

మీరు పంపిన 'ప్రముఖాంధ్ర' ఇరువది సంవత్సరాల సంచిక శ్రీ దత్తవిజయనాంద తీర్థస్వామిజీవారి చేతికి అందినది. శ్రీస్వామిజీవారు, రామబాణంలా దూసుకుపోతున్న మీ బాణిని చూసి ఆనందించారు. మీ పత్రికలో ప్రచురింపబడుతున్న పలు విజ్ఞానాంశాలకు, తేనెతొలుకే తేటతెలుగులో, పాఠకులకు అర్థమయ్యే లాగా తెలియచెప్పే శైలికి ఆనందించారు. శ్రీరామచంద్రుని సఖ్యతను గురించిన మంచిమాటను తెలిపినందుకు చాలా సంతోషించారు. భక్తిమాలలో వచ్చే వ్యాసాలను మీ భాషలోకి మార్చుకొని ప్రచురించుకొంటున్నందుకు సంతోషం. ఇది భక్తిమాలలోని వ్యాససారంశమనే మాటను కూడా ఇకపై చేర్చగలరని మనవి.

మీ కలం నుండి జాలువారే పద ఒరవడిలో "జన్మభూమి– కర్మభూమి"పై గల ప్రేమ గొప్పగా ఉంది. ప్రముఖాంధ్ర సమాజానికి దర్పణంలాగా ఉంది.

అధికారులకు అవసరమయ్యే సూచనలు, సామాన్యులకు తెలియవలసిన సూత్రాలు, ఆధ్యాత్మికులకు కావలసిన జ్ఞానసంబంధమైన విషయాలూ, వైజ్ఞానికులకు అవసరమైన అంశాలు, వారు సాధించవలసిన లక్ష్యాలు ఉన్నాయి. కళారంగానికి చేయవలసిన సేవలు, కళాకారుల యోగక్షేమాల గురించిన సమాచారములు ఉన్నాయి. దీర్ఘదర్శనంతో సమాజపురోభివృద్ధికి, వ్యక్తిగత అభివృద్ధికి అవసరమగు విషయాలు ప్రచురితమవుతున్నాయి. సమాజాభివృద్ధికి కావలసిన ఇటువంటి పలు అంశాలుగల 'ప్రముఖాంధ్ర' పత్రిక, పత్రికారంగంలో మరింతగా అభివృద్ధిపథంలో ముందుకు సాగగలదని శ్రీస్వామీజీవారు అభిలషించారు.

"ఇరువది సంవత్సరాల జన్మదినోత్సవం జరుపుకొంటున్న 'ప్రముఖాంధ్ర'ను పెంచి పెద్ద చేసిన, శ్రీ రామారావుగారు ఆయురారోగ్యాలను కలిగి, మరిన్ని జన్మదినోత్సవాలను జరుపుకొనేలాగా పత్రికను నడిపించెదరు గాక! సమాజమనే క్షేత్రంలో అక్షరమనే ఓషధీ బీజాలను వెదజల్లుతూ, ప్రపంచ తెలుగుల మేలును కాంక్షిస్తూ, వారి మనస్సులను దోచుకుంటున్న ప్రముఖాంధ్ర పత్రికపైన, ప్రతికాధిపతి శ్రీ రామారావుగారిపైన శ్రీ ఆదిగురుదత్తస్వామి, పూజ్యశ్రీ గణపతిసచ్చిదానంద స్వామీజీవార్ల అనుగ్రహం ప్రసరించుగాక!" అని ఆశీర్వదించారు.

**జయ గురుదత్త.**

ఇట్లు, నమస్కారములతో,

**అంతేవాసి, రామ్‌జీ**

**(ములుకుట్ల మెహర్ శ్రీరామ్)**

## లేఖలు



**ప్రముఖాంధ్ర మాసపత్రిక సంపాదకులకు నమస్కారం!**

**మహాశయా!** తమ సంపాదకత్వంలో వెలువడుతున్న ప్రముఖాంధ్ర మాసపత్రిక 2014 జనవరిలో 20వ జన్మదినోత్సవ సంచిక వెలువరిస్తున్నందుకు, ప్రముఖాంధ్ర పాఠకుడిగా, వ్యాసాలు పంపుతున్నాను. తాము ఆదరంతో ప్రచురిస్తున్నందుకు అభినందిస్తున్నాను. విశ్వవ్యాప్తిగల తమ పత్రిక భారతీయ సాంస్కృతిక వైభవాన్ని చాటే ప్రముఖపత్రికగా చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. శుభాకాంక్షలతో

భవదీయ – **జానమద్దిహనుమచ్ఛాస్త్రి**

**జా**నమద్ది హనుమచ్ఛాస్త్రి పరమపదించడానికి ముందు నెల ఈ ఉత్తరాన్ని 'ప్రముఖాంధ్ర'కు వ్రాసారు. దివికేగే ముందు వ్రాసిన వారి ఉత్తరం దివ్య ఉత్తరంగా భావిస్తున్నాను.

– గోటేటి

## శ్రీ జయ నామ ఉగాది కవిత
## 'ఆశలు తీరి కాంక్షలు నెరవేరాలి'



1. శ్రీజయనామ సంవత్సరమా
   నీ రాక విజ్ఞత పెంచి
   అజ్ఞానాన్ని త్రుంచి
   సర్వజగత్తుకి మేలు చేయాలి
2. లేలేత చివురు లేసి
   మావికొమ్ము కనువిందు చేస్తుంటే
   చింతలచీకట్లు పారిపోవాలి
   నీ రాకతో భోగభాగ్యాలు చేకూరాలి!
3. లేమి మాయమై కలిమి మా పరమై
   కుత్సితం దూరమై జ్ఞానం మా వశమై
4. నీ రాక సర్వసంపదల్ని ప్రసాదించాలి!
   సహన గుణాన్ని అలవర్చాలి!
   అన్నదమ్ములు ఐకమత్యం కల్గి ఆత్మబంధువులై నిలవాలి
5. శ్రీ జయనామ సంవత్సరమా
   నీ ఆగమనంతో ఆశలు తీరి
   కాంక్షలు నెరవేరి అభ్యుదయ
   మార్గంలో పయనించాలి!

– మేడిచర్ల సూర్యప్రకాశరావు,
రామరాజు లంక

## తేనెధార తెలుగు


ప్రాకృతం అనే ముడి ఖనిజం నుంచి
లభించిన మేలిమి బంగారం తెలుగు!
భాష అనే శిశువు కోసం అమ్మ కట్టిన
ఊయల తెలుగు!
సాహితీమూర్తులు అనే తేనెటీగలు సమకూర్చిన
తేనెధార తెలుగు!
పల్లెసీమ అనే పాడియావు పొదుగునుండి వచ్చిన
పాల తెలుపు తెలుగు!
పుస్తకం అనే పున్నమికి పూచిన వెన్నెల వెలుగు తెలుగు!
తెలుగు వెలిగించింది భాషా దీపాన్ని!
సంస్కృతి అనే చమురు పోసి, తెలుగు వెలిగించింది
ఆరిపోని అఖండ దీపాన్ని!
ఆంగ్లమైనా, అన్యభాషలైనా సూర్యుడిలాంటి
తెలుగు వెలుగు ముందు దివిటీల తప్ప
దీటైనవి కాలేవు!
మేడిపండు భాషల మమకారాన్ని వదిలి
తెలుగు మామిడిపండు కమ్మదనాన్ని
చవిచూస్తే చాలు అమృతం రుచి తెలిసివస్తుంది
అమ్మభాష గొప్పతనం అర్థమవుతుంది.

– సోమిశెట్టి వేణుగోపాల్

# ఆయన 'గాడ్' - అందరికీ గార్డ్!

మీరు వెదురుపాక (తూర్పు గోదావరి జిల్లా) వెళ్లి చూడండి. ఆయన విజయ దుర్గా పీఠాధీశుడు గాడ్. ఆయనకు ప్రాక్పశ్చిమదేశాల్లో ఎందరో భక్తులైన శిష్యులున్నారు. విచిత్రమేమంటే ఆయన ఎవర్నీ శిష్యులుగా పరిగణించరు. అమ్మాయీ! అబ్బాయీ! ఏరా! బాబాయ్! బావగారూ! తమ్ముడూ- అనే పిలుస్తారు. తరచి తరచి క్షేమాలు అడుగుతారు. ఎవరైనా తమ బాధలు చెబితే భయపడకు అన్నీ నేను చూసుకుంటానని ధైర్యం చెబుతారు. ప్రక్కనున్న వారిని పిలిచి, ఒరేయ్! వీణ్ణి/ ఈమెను తీసుకుని వెళ్ళి అమ్మవారికి కుంకుమపూజ చేయించు అంటారు. డబ్బూ, దస్కమూ ఇవ్వనవసరం లేదు. భోజనం కూడా చేసి రావచ్చు.

అన్ని ఊళ్లలోనూ సంక్రాంతి 3 లేదా 4 రోజులైతే వెదురుపాకలో 5 రోజులు. ఆశ్రమ ధర్మాధికారి వి. బాపిరాజు ఆయనకు సోదరుడే కాదు, మనకూ సోదరుడూ, బావే! అక్కడున్న పి.ఆర్.వో. పెద్దబాబు మనకు పెదబాబే, ఎక్కడుందీ చుట్టరికం! గురుశిష్యుల బాంధవ్య బంధం? ఈ సంబంధం మధ్య అంతరాలుండవు; ఆత్మీయత ఉంటుంది.



## గోటేటి భాషణం - గోకుల కృష్ణుని ప్రసాదితం!

### సనాతన ధర్మమునే ఆశ్రయించండి!! సర్వశుభముల నొసగేదీ - సర్వమత కర్తలకు దారిచూపించినదీ మార్గమే!!!-

సనాతన ధర్మము అన్ని మతాలలోనూ ప్రవేశించింది. ఏసుక్రీస్తుగానీ, మహ్మద్ ప్రవక్తగానీ, గురునానక్‌గానీ, ఏ యితర మతగురువులయిననూ - **'అహింసను పాటించు! అధర్మానికి చోటివ్వకు, అసత్యము పలుకకు! అందర్నీ ప్రేమించు. ముఖ్యంగా పొరుగువాని సఖ్యంకోరు! నీ ధర్మాన్ని విడువకు. నీ ధర్మాన్ని అన్యులపై రుద్దకు! అసలు అన్యులనే భావన నీలోరానీయకు. అందరూ మన మంచికే! అంతా మనమంచికే!** అనిన దృఢనిర్ణయాన్ని కల్పించుకున్నావంటే నీకు ఢోకాలేదు. నీ ప్రక్కవాని క్షేమానికి అడ్డులేదు. ఇక వైషమ్యం యెక్కడిది? వైష్యమేర్పడినపుడే కదా విరోధులు! విరోధం లేక అందరూ సఖ్యంగా ఉన్నపుడు శాన్తి తనకుతానుగా తరలి, వెల్లువలై అందరి మనసులనూ ఆనంద పరవశుల్ని చేస్తుంది!

ఈ సత్యం గ్రహించడానికి నాకు 82 సం॥ములు పట్టింది. ఇప్పుడీ సత్యం ఈ చింకి హృదయానికీ, శరీరానికీ ఉపయోగపడుతుందా; అందుకే మీకు ఉపయోగం కాగలదని చెబుతున్నాను. అందరూ నాకు 'సహస్ర చంద్ర పూర్వ దర్శనం' అని భావించారు. వచ్చే సంవత్సరంగానీ 82వ సంవత్సరం పూర్తి కాదు.

- గోటేటి శ్రీరామారావు

**తప్పులెన్నుతూన్నవాడెపుడూ తన తప్పులెరుగడనీ! తప్పకుని తిరగడం తప్పని విదితమైంది. తనువు వుండగా తప్పు తెలుసుకోవడము అదృష్టమే! ఆ అదృష్ట ప్రదాత భగవంతునికి సహస్రాభివందనము లందచేయాలి! 'జయ' నామ వత్సరము నుంచీ ఈ సత్సంకల్పం కలిగి ఉండండి. విభజింపబడ్డారు కదాయని వైషమ్యాలకులోను కావద్దు.**

# అశోకుని ధర్మచక్రానికీ - నాలుగు సింహాల ధర్మస్తంభానికి విరుద్ధంగా సాగిన దశాబ్ద పాలనం!!

ఒక శతాబ్ద కాలం సాగినంత ఎత్తుగా ఈ దశాబ్దంలో అధర్మపాలనం జరిగింది. ఎప్పుడూ ఇంత అధర్మ, అవినీతి, అశాంతి పాలన, అనైతిక హింసాత్మక పాలన జరిగిన ఘట్టాలు స్వతంత్ర భారతచరిత్రలో జరుగలేదు. ఒక జాతీయ పార్టీ అధ్యక్షురాలు నాయకులందర్నీ దాసానుదాసులుగా పాదక్రాంతులను చేసుకున్నది. ఇందిరాగాంధీ పాలన కూడా ఇంత నియంతృత్వంగా జరుగలేదు. హిట్లర్ స్టాలిన్‌లు కూడా ఇంత నియంతలుగా వర్తించిన దాఖలాలు లేవు. 'ప్రముఖాంధ్ర'లో రాజకీయ భావనలు తావివ్వని పత్రికగా నడుపుదా మన్న వజ్ర సంకల్పాన్ని మరో అవినీతి వజ్రం కోసేసింది. నాయకులింత చేతకాని వాళ్లా! యని నా మస్తిష్కం క్షణక్షణమూ రోదిస్తూనే ఉన్నది. మరల స్వాతంత్ర్యం కోల్పోతామా అనే పెను భయం దొలి చేస్తున్నది. పోరాడే ధీశక్తిగల మొరార్జీ దేశాయ్, జయప్రకాష్ నారాయణలూ లేరు. వల్లభాయ్ పటేల్ వంటి స్థిరచిత్తంగల నాయకులు లేరు. స్వామి వివేకానంద వంటి ధీయుతులైన సనాతన ధర్మ గురువు లొక్కరూ లేరు. శ్రీహరీ! యెక్కడున్ననూ దిగి రావయ్యా!

అశోకచక్రవర్తి ధర్మచక్రమూ, ఆయన నాలుగు పాదాలధర్మపాలనకు చిహ్నమైన నాలుగుసింహాల ధర్మ స్తంభానికి విరుద్ధమైన పాలన సాగించేవారిని ఇంటికి పంపండి. జాతీయ పతాకంలోని ధర్మచక్రం గురించి తెలుసుకోవాలంటే అశోకచక్రవర్తిని గూర్చి తెలుసుకోవాల్సిన అవసరం వచ్చింది.



ఈ దేశాన్ని ఎందరెందరో గొప్పగొప్ప చక్రవర్తులు పాలించారు. సామ్రాజ్ అశోకచక్రవర్తి పేరును, ఆయన ధర్మపాలనను భారతదేశం ఆదర్శంగా తీసుకున్నది. మౌర్యవంశరాజుల్లో అశోకుడు ధర్మపరుడే కాదు. మహావీరుడు. ఆయన పాలన ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, బంగ్లాదేశాలను ఔత్తరప్రాంతం నుండి కన్యాకుమారి, ఒరిస్సా ఆంధ్రప్రదేశ్‌లోని కళింగరాజ్యం వరకూ విస్తరించింది. కళింగరాజ్యంతో చేసిన యుద్ధం అశోకుడి జీవితంతోపాటు మౌర్య సామ్రాజ్యగతినే మార్చేసింది. యుద్ధం తరువాత శాంతికాముకుడై బౌద్ధమతాన్ని స్వీకరించాడు. సుమారు 40 ఏళ్ల పరిపాలనా కాలంలో అశోకుడు ప్రజలకు ఉపయోగకరమైన పనులను చేశాడు. ఇప్పుడు మన జాతీయపతాకంలో ఉన్న చక్రం, నాలుగు సింహాల గుర్తు, **సత్యమేవ జయతే** అనే మాటను, నాలుగు సింహాలకు కుడి ఎడమల్లో ఎన్న ఎద్దు, గుర్రం చిహ్నాలను ప్రథమంగా వాడింది అశోకుడే. ధర్మాన్ని, సత్యాన్ని తూచా తప్పకుండా చరిస్తూ ప్రజల అవసరాలను నిత్యం తెలుసుకుని వాటిని నెరవేర్చే వాడు.

**అశోకుడి పరిపాలన గొప్పతనం** ఒక రోజు కొద్ది మంది బాటసారులు మధ్యాహ్నం రోడ్డు మీద నడుస్తూ ఎండకు కడగండ్లు పడుతున్నారు. తాగడానికి నీరులేక దాహంతో అలమటిస్తున్నారు. మారువేషంలో ప్రజల ఇబ్బందులను గమనిస్తున్న ఆయనకు బాటసారులు పడే బాధలు కనిపించాయి. వెంటనే ఆయన రాజధానికి వచ్చి రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటాలని ఆదేశాలు జారీ చేశాడు. బాటసారులు అలసట తీర్చుకునేందుకు రోడ్డుకు దగ్గర అక్కడక్కడా సత్రాలను నిర్మించాడు. తాగునీటికి ఇబ్బందులు పడకుండా బావులను తవ్వించాడు. ప్రజలు తమకు జరిగిన అన్యాయాన్ని చక్రవర్తికి చెప్పుకునేందుకు వీలుగా ధర్మగంటను ఏర్పాటు చేశాడు. బాధితులు ఎవరైనా ఏ సమయంలో అయినా ఈ ధర్మగంటను మోగిస్తే స్వయంగా అశోకుడే వచ్చి వారితో మాట్లాడేవాడు. సత్యాసత్యాన్ని వెంటనే తెలుసుకుని వారికి న్యాయం చేసేవాడు. ప్రజాస్వామ్యంలో మనం ఆయన విధానాలను ఆదర్శంగా పాటిస్తున్నామంటే అశోకుడు ఎంత గొప్ప చక్రవర్తియో అవగాహనమవుతుంది. పరిపాలనలో ఎన్నో కొత్త విధానాలను తీసుకువచ్చారు. మొదటగా మనం ఇప్పుడు చెప్పుకునే రెవిన్యూ వ్యాపార విధానాలు ఆయనివే. పరిపాలనా సౌలభ్యం కోసం కొన్ని గ్రామాలను ప్రావిన్సులుగా విభజించాడు. పరిపాలన ఒకే చోట కేంద్రీకృతం అయితే అవినీతి జరిగే అవకాశముందని మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశాడు. ప్రజలకు న్యాయాన్ని అందించడం కోసం ఒక ప్రత్యేక ధర్మ వ్యవస్థను ఏర్పాటు చేశారు.



అశోకుడు క్రీస్తు పూర్వం 304లో బిందుసారుడు, సుభద్రాంగి దంపతులకు నేటి పాట్నాగా చెప్పుకునే పాటలీపుత్రంలో జన్మించాడు. ఆయనకు నలుగురు భార్యలు, నలుగురు కొడుకులు ఉన్నారు. కళింగయుద్ధం తరువాత బౌద్ధమతాన్ని స్వీకరించిన ఆయన రాజ్యంలో సైన్యాన్ని పూర్తిగా రద్దు చేశారు. ఈ చర్యే తరువాత కాలంలో మౌర్య సామ్రాజ్య పతనానికి దారి తీసింది. బౌద్ధమతాన్ని శాంతి, సహనం ప్రేమ గుణాలను ప్రచారం చేయడానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశాడు. చివరికి పాట్నాలోనే క్రీస్తు పూర్వం 232లో ఆయన చనిపోయారు. బౌద్ధమత వ్యాప్తికి జీవితాంతంతం శ్రమించాడు. ఇతర దేశాల్లో బౌద్ధమతం విస్తరించుటకు అశోకచక్రవర్తి చేసిన అవిశ్రాంత కృషే కారణం. చైనా, జపాన్, టిబెట్, నేపాల్‌లకు విస్తరించింది. నిజానికి భారతదేశ అంతర్భాగమైన నేపాల్‌లో బుద్ధుడు జన్మించి, భారతదేశంలో బౌద్ధమతం వర్ధిల్లింపచేసినా ఆ మతం భారతదేశంలో ఉనికిని కోల్పోయింది. చైనా, టిబెట్, జపాను నేపాల్‌లో దేదీప్యమానంగా వర్ధిల్లుతూంది. కమ్యూనిస్టుల ధాటిని తట్టుకోగలిగిన బుద్ధమతం ధర్మయుత మతం 'బౌద్ధం'. దాని ప్రాచుర్యానికి కారకుడు అశోకుడు. భారతదేశానికి బుద్ధుడే ధర్మదర్శి. ●



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



86

## పద్నాలుగవ అధ్యాయము - గుణత్రయ విభాగయోగము

**15. రజసి ప్రళయం గత్వా కర్మసఙ్గిషు జాయతే**
**తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే.**

**వ్యాఖ్య :-** రజోగుణాధిక్యత గలిగి మరణించువాడు తనయొక్క సంస్కారమునకు అనుగుణ్యముగనే తిరిగి కర్మాసక్తులయందు జన్మించుచున్నాడు. అట్లు జన్మించి, మఱల పెక్కు బహిర్ముఖ కార్యములందు, విషయాదులందు ప్రవర్తించి - తిరిగి మరణించుచు - ఈ ప్రకారముగ సంసార బంధము నుండి విడివడక, పెక్కు యాతనల ననుభవించుచు అశాంతి గలిగియుండును. ఇక తమోగుణాధికత్య యందు మరణించువాడు హీనచరితులగు మూఢజనులందో, లేక పశుపక్ష్యాదులందో జన్మించును. అట్టివా రెన్ని దుర్భర దారుణ దుఃఖముల ననుభవించవలెనో! కావున అట్టి భయంకర పరిణామములు, భీషణ దుఃఖ జనక పరిస్థితులు తనకు కలుగకుండ జీవుడు అతిజాగరూకుడై జీవితకాలమున, మరణము దవ్వుననున్నప్పుడే ప్రయత్నపూర్వకముగ ఆ రజోగుణ తమోగుణరూప ఘోర పిశాచములను తన హృదయగేహము నుండి తరిమివేసి, భగవద్భక్తి, వైరాగ్యము, ఆత్మజ్ఞానము - ఇత్యాది సద్గుణరాశిని అలవఱచుకొని ముక్తుడై జన్మ సార్థకత నొందవలయును.

**16. కర్మణస్సుకృతస్యాహు స్సాత్త్వికం నిర్మలం ఫలమ్**
**రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్.**

**వ్యాఖ్య :-** ప్రతి జీవియు సుఖమునే కోరునుగాని దుఃఖమునుగాదు. అయితే ఆ సుఖము దేనివలన కలుగునో ఆ కార్యములను చేయవలెనుగాని దుఃఖజనకములగు క్రియలనుగాదు. నిర్మలమగు, అనగా రజస్తమస్సంపర్కములేని సుఖము దేనివలన కలుగును? సాత్త్విక కర్మచే, దుఃఖము, అజ్ఞానము దేనివలన కలుగును? రాజసిక తామసిక కర్మలను త్యజించివేయవలెను. నిప్పులో చేయిపెట్టిన కాలునని తెలిసిన వాడు మఱల దానిచెంతకు జనునా? అట్లే రాజస తామస కర్మలకు దుఃఖము, అజ్ఞానము ఫలములని భగవానుడు తెలుపుటచే, వారి వాక్యములందు పరిపూర్ణ విశ్వాసముంచి, అట్టి కర్మలను వదలిపెట్టి సుఖప్రదములగు సాత్త్విక కర్మములనే ఆశ్రయించవలెను. ఇట్లు కావించి క్రమముగ సాధనయొక్క పరిపక్వతచే ఆ సత్త్వగుణమునుగూడ దాటి గుణాతీత పరమాత్మస్థితిని చేరుకొనవలసియున్నది. ఆ స్థితియందు సాత్త్విక సుఖమును గూడ దాటివైచి గుణసంపర్కములేని కేవలానందమునే అనుభవించును.

**'రజసస్తు ఫలం దుఃఖమ్'** - రజోగుణ రూపములగు తృష్ణా, కామక్రోధాదుల యొక్క ఫలము దుఃఖమని చెప్పుటవలన సాధకులు, ముముక్షువులు వాని విషయమై అతిజాగరూకులుగనుండి, వానిని త్యజించివేయవలెను. ఎవరికైనను దుఃఖము, అజ్ఞానము గలిగినచో, అయ్యవి రజోగుణ తమోగుణముల ప్రభావముచే గలిగినవని (ఈ భగవద్వాక్యములవలన) నిశ్చయించి ఆ దుర్గుణములను వదలివేయవలెను. దుఃఖనివారణకు, సుఖప్రాప్తికి ఇది తప్ప వేఱొక ఉపాయ మెద్దియు లేదు.

**'అజ్ఞానం తమసః ఫలమ్'** - అన్ని దుర్గుణములు అజ్ఞానమునం దంతర్భూతము లయే యుండును. కావున, రజోగుణఫలమగు దుఃఖమున్ను ఈ అజ్ఞానమం దిమిడియే యున్నదని గ్రహించవలెను. కావున ఇది అత్యంత ప్రమాదకరమై యున్నది. ముముక్షువు లెవరును దీనిని గూడ దరికి జేర్చరాదు.

**17. సత్త్వాత్సఞ్జాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ**
**ప్రమాదమోహౌ తమసో భవతోऽజ్ఞానమేవ చ**

**వ్యాఖ్య :-** తత్త్వము బాగుగ దృఢపడుట కొఱకై - ఉపాధ్యాయుడు విద్యార్థికి బోధించిన చందమున - భగవానుడు అర్జునునకు చెప్పిన విషయమునే వివిధ రీతుల మఱల మఱల తెలియజెప్పుచున్నారు. లోభము, అజ్ఞానము మున్నగునవి దుఃఖప్రదములు కావున అవాంఛనీయములైనవి. కాబట్టి అవి వేనివలన కలుగునో, అట్టి రజోగుణ, తమోగుణములను దూరీకరించి జ్ఞానదాయకమగు సత్త్వగుణమునే విజ్ఞుడాశ్రయించవలయును.

**18. ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యే తిష్ఠన్తి రాజసాః**
**జఘన్య గుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః.**

**వ్యాఖ్య :-** సత్వగుణము గలవారు ఊర్ధ్వలోకములను, ఊర్ధ్వగతినే పొందుదురని తెలుపుటవలన, ఆ గుణము అవలంబనీయమనియు, రజోగుతమోగుణయుతులు, మధ్య లోకమును, అధోలోకమును బొందుదురని చెప్పుటవలన ఆ గుణములు అభిలషణీయములు కావనియు స్పష్టమగుచున్నది. దీనినిబట్టి ఊర్ధ్వగతిగాని, అధోగతి గాని వారి వారి యధీనమునందే కలవని తేలుచున్నది. కాబట్టి ప్రయత్నపూర్వకముగ సత్త్వగుణసమాశ్రయము ద్వారా ఊర్ధ్వగతినే పడవేయుటకు సర్వులును యత్నించవలెను.

(తరువాయి వచ్చే సంచికలో)

Lovely Stay at Holy Tirupathi    The Gateway of Lord Balaji

HOTEL MAYURA

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"

If you want Comfortable Stay - Stay at

badam group

BADAM BALAKRISHNA HOTEL

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

# సంగీత త్రిమూర్తుల ఊరు తిరువారూరు

## -వారందరూ తెలుగువారే-



తిరువారూరు ఏ౦విపుణ్య మొనరించినదోగానీ, సంగీత త్రిమూర్తులనబడే శ్యామ శాస్త్రి, త్యాగరాజు, దీక్షితులు ముగ్గురూ తిరువారూరులోనే జన్మించారు. తిరువారూరు భాగ్యమేమోగానీ ప్రక్కనే కావేరీ నది ప్రవహిస్తున్నది. తిరువారూరు తీరంలో కావేరి ఉండడం వల్లనో ఏమో కావేరి కెరటాలలో సన్న గొంతుతో సంగీత స్వరము సన్న సన్నగాలిని వీయిస్తూంటూనే ఉంటుంది. ఈ సంగీతత్రయం జన్మించినందువల్లనేమో సంగీత స్వరాల్లో కావేరీ-అసావేరీ యని రెండు రాగాలున్నట్లు చెబుతారు.


తిరువారూరున కనతి దూరంలో తంజావూరు నగరమున్నది. అక్కడున్న అత్యున్నత పురాతన శివాలయం బృహదీశ్వరాలయం. ఈశ్వరుని కృపావిశేషం త్యాగరాజవారి తల్లిదండ్రులపై ప్రసరించి 'త్యాగరాజు' అనే పేరు పెట్టారు. పరమేశ్వరుడు రాగనృత్యప్రియుడైనట్టే, శ్రీరాముని పట్ల పరమభక్తి విశేషములు కలవాడైనట్టుగానే ఆయన పేరు పెట్టబడిన త్యాగరాజులవారు పిన్నతనమునుంచీ శ్రీరామునిపై భక్తిశ్రద్ధలు పెంచుకుని రామభక్తితో వేల కొలదీ కీర్తనలను రచించి, స్వరములు కట్టి ఆలాపించారు. ఆయన గాత్ర విశిష్టతనూ, భక్తితన్మయత్వానికీ అబ్బురపడి వేలాది శిష్యులు ఈనాటికినీ ఆ సంకీర్తనములే చేస్తూ అమలానందభరితులయ్యారు. ఈ సంగీత త్రిమూర్తులు తిరువారూరులోనే పుట్టిన తెలుగువారు కావడం, అచ్చతెలుగుభాషలో కీర్తనలు వ్రాయడం మహదానందకరమైన విషయం. నేను తిరువారూరు వెళ్ళాను. సమాధి మందిరం చూశాను. తంజావూరు వెళ్లి త్యాగరాజస్వామివారు పూజచేసిన సీతారామ పరివార విగ్రహాలను చూసాను.

శ్యామశాస్త్రి, త్యాగరాజస్వామి, ముత్తుసామి దీక్షితులు కర్ణాటక సంగీతానికి జవసత్వాలనిచ్చిన త్రిమూర్తులు. సంగీత జ్ఞానానికి,సాహిత్య వైభవానికి, అనన్య భక్తికి చిరునామాగా నిలిచి ఎందరో శిష్యులకు మార్గదర్శకంగా నిలిచారు. ఇప్పటికీ సంగీత ప్రియుల నీరాజనాలు అందుకుంటున్నారు. వారు కాలం చేసిన తరువాత సంగీతత్రిమూర్తులుగా పేరుగాంచినా, వారికి మాత్రం ముందే తెలిసిందేమో తాము కారణజన్ములమని అందుకే ముగ్గురూ ఒకే ఊరిలో, అదీ ఒకే ఆలయానికి సమీపంలో జన్మించాలని వాంచించారేమో! ఆపుణ్యభూమే తమిళనాడులోని తిరువారూరు. వారుపుట్టిన తరువాత కుటుంబాలు తంజావూరు ప్రాంతాలకు తరలివెళ్లినా.. చరిత్రకు ఆనవాళ్లుగా, సంగీత విద్యార్థులకు యాత్రస్థలాలుగా ఇప్పటికీ ఆ మహానుభావులు జన్మించిన ఇళ్లు వెలుగొందుతున్నాయి. తిరువారూరులో శివుడికి నెలవైన త్యాగరాజ స్వామి ఆలయం నుంచి కూతవేటు దూరంలోనే ఉన్న ఆ ఇళ్లపై సంగీతోత్సవాల సందర్భంగా పూరించిన ప్రత్యేక కథనం.

❊ శ్యామశాస్త్రి జన్మించిన ఇల్లు ఎంతో ముచ్చటగా ఉంటుంది. ఇందులో చక్కని చిత్రాలు, విగ్రహాలు ఉన్నాయి. నిజానికి శ్యామశాస్త్రికి పూర్వం ఆ వంశంలో వేదపండితులు, పురోహితులేగాని, సంగీత విద్వాంసులు లేరు. శ్యామశాస్త్రిని తండ్రి తెలుగు, సంస్కృతాలలో నిష్ణాతుడ్ని చేశారు. చిన్నప్పుడు మేనమామ వద్ద సంగీతంలో ప్రాథమికాంశాలు నేర్చుకున్న ఆయన యుక్త వయసులో తమ ఇంట చాతుర్మాస్య వ్రతం చేసిన 'సంగీత స్వామి' వద్ద శిక్షణ తీసుకున్నారు. ఆయన నుంచి సంగీత శాస్త్ర గ్రంథాలను అందుకున్నారు. తల్లిదండ్రులు వేంకట సుబ్రహ్మణ్యం అని పేరు పెట్టినా తదనంతర కాలంలో 'శ్యామశాస్త్రి'గా పేరుగాంచారు.

❊ త్యాగరాజస్వామి పుట్టిన ఇల్లు అప్పట్లో ఒక గది మాత్రమేనట. తరువాతి కాలంలో ఇంటిని విస్తరించారు. తల్లిదండ్రులవైపువారు సంగీత విద్వాంసులవడంతో త్యాగరాజస్వామికి కూడా చిన్ననాటి నుంచే సరిగమలు అలవడ్డాయి. ఆయన వీణ నేర్చుకున్నారు. యుక్తవయసులోనే సొంతంగా కీర్తనలను కూర్చుకునేవారు. స్థానిక దేవుడైన త్యాగరాజస్వామి పేరును, అంటే శివుడి పేరును తల్లిదండ్రులు ఆయనకు పెట్టారు. ఆయన నిరంతరం రామనామ తత్పరుడై తదేకధ్యానంతో అనేక కృతులు, కీర్తలనను సృజించారు. అనంతర కాలంలో ఆయన పుట్టిన గదిలో ఒక బల్లపై ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేసుకున్నారు.

❊ ముత్తుస్వామి దీక్షితులు జన్మించిన ఇల్లు ప్రస్తుతం ఒక ప్రదర్శనశాలగా మార్చారు. ప్రవేశద్వారంపై శ్యామశాస్త్రి త్యాగరాజు, ముత్తుసామి దీక్షితుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. లోపల దాదాపు మూడువందలమంది కూర్చోగలిగేంత హాలు, ఓ వేదిక ఉన్నాయి. ఒక పక్క ముత్తుస్వామి దీక్షితుల విగ్రహం ఏర్పాటు చేశారు. వీణావాదనకు మంత్రయుక్తమైన కృతుల కూర్పునకు పేరుగాంచిన సంగీతగాన ప్రియులు ఆయన శిష్యులు అక్కడే గురువుకు నివాళులర్పిస్తుంటారు. ●



ముత్తుస్వామి దీక్షితులు పుట్టిన స్థలం



త్యాగరాజ స్వామి పుట్టిన ఇల్లు




శ్యామశాస్త్రి జన్మించిన స్థలం

### ఆ విగ్రహాలను వారి అన్నగారు కావేరిలో పడేసారు.

కర్ణాటక సంగీత పరిణామక్రమంలో చరిత్రాత్మకమైన మలుపు తాగ్యరాజు. కర్నూలు జిల్లాలోని కాకర్లగ్రామానికి చెందిన రామబ్రహ్మం, సీతమ్మ దంపతులకు 1767 మే 4న ఆయన జన్మించారు. త్యాగయ్య పుట్టాక ఆ సంగీత సాహిత్య విద్వాంసుల కుటుంబం అక్కడనుంచి తిరువారూరుకు వెళ్లి అక్కడ స్థిరపడ్డారు.

ఆనాటి పరిస్థితులు త్యాగయ్యకు చిన్నప్పుడే సంగీత నిష్ఠ, నాద జ్ఞానం కలిగించాయి. ఆ రోజుల్లో గొప్పవాళ్ళ ఆశ్రయం పొంది, సంగీత గానం చేయడం, రచన సాగించడం సామాన్య లక్షణం. కానీ వారందరికీ భిన్నంగా త్యాగరాజు మాత్రం రాజాశ్రయం వద్దనుకున్నాడు. గురువు శొంఠి వెంటకరమణయ్య మార్గనిర్దేశకత్వంలో దేవుని దయతో, ప్రతిభాపాటవాలతో జీవితం గడపాలనుకున్నారు. నలుగురికీ సంగీతం నేర్పి, ఈ నాదజ్ఞానాన్ని వ్యాపింపచేయాలనుకున్నారు. తద్వారా దైవసంకీర్తన సంప్రదాయాన్ని స్థిరంగా జనంలో నెలకొల్పాలనుకున్నారు. భక్తికి ప్రాధాన్యమిస్తూ డాంబికమైన ఆచారాలనూ, ప్రజల బలహీనతలనూ, రాజుల కుటిలవర్తననూ శిష్టవ్యావహారికంలో సూటిగా విమర్శిస్తూ, ఆవేశాత్మకంగా కీర్తనలు రాయడమే కాదు, కృతులలో సంగతులను కూర్చడం లాంటి ఎన్నో మార్పులను ఆయన చేపట్టారు. అపూర్వమైన ఎన్నో రాగాల్లో ఆయన కృతులు రాశాడు. 'దివ్యనామ కీర్తనలు, 'ఉత్సవ సంప్రదాయ కీర్తనలను' అనే బృంద కీర్తనలు, సంగీత ప్రియులకు సుపరిచితమైన 'ప్రహ్లాద భక్త విజయం' 'నౌకా చరిత్రం', 'సీతారామ విజయం' అనే సంగీత నాటకాలు ఆయన రచనలే. అన్నమయ్య, పోతన లానే త్యాగయ్య కూడా నరులను నుతించడం కన్నా, సాక్షాత్ నారాయణుడి స్తుతి మీదే తన దృష్టి పెట్టాడు. వివిధ సందర్భాలలో అప్పటికప్పుడు ఆయన ఆలపించిన 'నిధి చాల సుఖమా.. రాముని సన్నిధి చాల సుఖమా' 'ఆరగింపవే పాలారగింపవే', 'తెర తీయగరాదా', 'ముందు వెనుక యిరు ప్రక్కల దోడై', 'నా జీవధార..' లాంటి కృతులు, వాటికి అనుబంధంగా వినిపించే కథలు ఎన్నెన్నో! వేదాలు, ఉపనిషత్తుల, రామాయణంలో చెప్పిన సారమంతటినీ ఎంతో తేలిక మాటల్లో తన కృతుల ద్వారా అందించాడు త్యాగయ్య. పల్లవి, అనుపల్లవుల్లో తాను చెప్పదలచుకున్న కీలకమైన భావం, మిగిలిన కీర్తన అంతా ఆ ఆలోచనను సోదాహరణంగా విశదీకరించడం కనిపిస్తుంది. తన అజరామరమైన కీర్తనల ద్వారా త్యాగయ్య పుష్యబహుళ పంచమి (క్రీ.శ. 1847 జనవరి 6) నాడు పరమపదించారు. ఆ రోజున దేశంలోని సంగీత విద్వాంసులు తిరువారూరు చేరి పంచరత్న కృతులను సామూహికంగా గానం చేస్తారు.





# తెలుగువాళ్ళం...

## తరులు దాటి, గిరులు దాటి సాగరాలు దాటివెళ్ళినా ఒకే జాతి! ఒకే భాష అంటూ వర్ధిల్లిన వాళ్ళం!!

శునశ్శేపుడి నాటి వాడే ఆంధ్రుడు. విశ్వామిత్రుడు శనుశ్శేవుని తన పుత్రునిగా స్వీకరిస్తే అతడిని సోదరుడిగా అంగీకరించలేదు విశ్వామిత్రుని సంతానం. మొదటి యాభైమందీ మధుచ్ఛందనుడు. వారిలో పెద్ద. విశ్వామిత్రుడి సంగతి తెలియనిదేముంది? పాండి, ఆంధ్ర, పుండ్ర, శబర, పుళింద, మైతి జాతులలో– కలిసి పోండి అని శపించేశాడు. అలా విశ్వామిత్రుడి సగం సంతానం జాబితాలలో కలిసి పోయుంటుంది ఐతరేయ బ్రాహ్మణం. **తన్యహ విశ్వమిత్ర స్యైకశతం పుత్రా అనుః పంచాశత్ ఏకన్యాయం సోమధుచ్ఛందనః పంచాశత్ కనీయాంసః తద్వే జ్యావంసోనతేకులమ్ మేనిరే తాన్‌అను వ్యాజుమారన్ తాన్‌వః ప్రజాక్షిస్తేతి ఏతేంద్రాః పుండ్రాః శబరాః పుళిందా మూతిబా ఇత్యుదంత్యా బహినో భవంతి వైశ్యామిత్రత్రాదన్యూనామ్ భూయిష్టా** అని వివరిస్తోంది. ఈ కథను ఐతరేయం. బ్రాహ్మణం క్రీపూ 500 నాటిదంటున్నది.

విశ్వామిత్రుడు ఎప్పటివాడో మరి! ఆయనకు ముందునుంచి ఆర్యావర్తానికి సరిహద్దులలో వింధ్యకు దిగువన నివసిస్తున్న జాతులలో ఆంధ్రులొకరు అంటాడు మెగస్తనీసు. అశోకుని 13వ ధర్మలిపి శాసననంలో ఆంధ్రులు అతడి సామ్రాజ్యంలోని వారని, అతడి ధర్మబోధను అనుసరిస్తున్న వారినందరినీ ప్రశంసించాడు. ఏనమే ఇహరాజ విషయేషు యవనకమోబజేషు, నాభకేనాభ పంక్తిషు, భోజపితినిక్సేషు అస్త్రపుళిశ్రేషు సర్వత్ర దేవానం ప్రయిస్య ధర్మాను శిష్టిమనువర్తనే అని అశోక శాసనం తెలుపుతోంది.

ఆంధ్రులు తెలుగువారు కదా! అయితే తెలుగు అనే పదం భాషాపరంగా సంస్కృత గ్రంథాలలో కనిపించడం లేదు. వాయుపురాణంలో మాత్రం త్రిలింగా అనే పదం ఒకానొక జానపదం పేరుగా ఉంది. అలాగే ఈ పదం దేశవాచకంగా బ్రహ్మాండ పురాణంలో ఓ శ్రీశైల భీమకాళేశ మహేంద్రగిరి సంయుతం ప్రకారం మహత్ కృత్వా త్రీణి ద్వారాణి చాకరోత్ అపసత్త్రత్ర త్రిలింగ మితివిశ్రుతం అని అంటారు. స్కాందపురాణంలో కూడా కర్ణాటక శైవ త్రిలింగ మూర్జరా రాష్ట్ర వాసినిః అని త్రిలింగ పదం దేశవాచకంగా ఉంది. కనుక తెలుగువాడు పరమ ప్రాచీనుడైన భూమి పుత్రుడన్న సత్యం, చరిత్ర అందుతున్నప్పటినుంచి శాతవాహనలు మొదటి తెలుగు వంశపు రాజులు.

## తెలుగు పదానికి సందర్భానుసారమైన పదాలు ఉంటాయ్

నన్నయ్యగారి పద్యం నడక ఒక్కొక్క చోట తేలిగ్గా ఉంటుంది. కానీ భావం నిగూడం. చాలా మందికి అర్థం కాదు.

**వార్త :** మహాభారతంలో నారదమహర్షి ధర్మరాజుని రాజ్యపాలన ధర్మాలను అడిగే సందర్భంలో యీ పద్యం కనిపిస్తుంది. ఇది సభాపర్వంలో (1–51) వుంది.

**వార్తయందు జగము వర్తిల్లుచున్నది**
**యదియు లేనినాడు యఖిల జనులు**
**అంధకారమగ్నులగుదురు గావున**
**వార్త నిర్వహింపవలయు పతికి.**

మనం సర్వసాధారణంగా 'వార్త' అంటే సమాచారం అనే అర్థంలో వాడతాం. వార్తాపత్రిక, వార్తా మాధ్యమాలు అనేది వాడుక. కానీ యీ పద్యంలో వార్తకి అర్థం వేరు. ఈ పద్యానికి వ్యాసమూల శ్లోకానికి పండిత నీలకంఠుడు తన వ్యాఖ్యానంలో– వార్తా కృషివ్వాణిజ్యం పాశుపాల్యం కుసీదం చతుర్విదా అని వివరించారు. వ్యాపారం, పశుపాలన, వ్యవసాయం, వడ్డీ వ్యాపారం యిలా నాలుగు రకాలు అని దీని భావం. అయితే ప్రాచీన పదాలకు అర్థాలు మారినాయి. కాని నాటి భావాన్ని నేటి భావాలకు అన్వయించడం మన్నన కాదు. 'వార్త' అనగానే సమాచారం అని అర్థం చెప్పుకుంటాం ఆ పేరుగల పత్రికవారు అలాగే అనుకుంటారు. నన్నయ్యగారి భాషలో నానార్థాలు ఎక్కువ. పదం తేలిక అర్థం బరువు.

**వర్ధంతి :** మహానుభావులు మరణించిన రోజుని వర్ధంతిగా వాడడం పరిపాటి అయింది. వర్ధంతికి యీ అర్థం ఏ నిఘంటువులోను లేదు. దాని పుట్టు పూర్వోత్తరాలను పరిశీలించినా, పరిశోధించినా యీ భావం పొసగదు. సంస్కృతంలో 'వర్ధాపనం' అంటే ఆయుష్ పెరిగేందుకు చేసే క్రతువు. పుట్టిన రోజులో సారూప్యం వున్న మాటని పోయిన రోజుకి వాడడం విడ్డూరమే! 'వర్ధంతి' మాటని యీ అర్థంలో పత్రికలవారే సృష్టించి ప్రచారంలోకి తెచ్చారని, గాంధీ పోయినప్పుడు యీ మాట ప్రచారంలోకి వచ్చిందని కొందరి అభిప్రాయం.




ఏమైనా యీ పదం స్థిరపడిపోయింది. పిడుగుకీ పిండం అడుక్కోవడానికీ ఒకే పదం పనికిరాదు!

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*





# గురువందనమే! గురుర్బ్రహ్మా! గురుర్విష్ణోః। గురురుర్దేవో మహేశ్వరః
# గురుసాక్షాత్పరబ్రహ్మా తస్మయ్ శ్రీశ్రీశ్రీ కందుకూరి శివానందత్పర బ్రహ్మై నమః

ఏనాడు చేసుకున్న పుణ్యఫలమో భాగ్యనగరవాసులకు సాక్షాత్పరమేశ్వరాంశులైన శివగురు శ్రీశ్రీశ్రీ కందుకూరి శివానందమూర్తి గురువర్యుల 'గురువందనమ్' చేసుకునే మహద్భాగ్యం లభించింది. ఇది 'దర్శనమ్- వెంటకరమణశర్మ తీసుకున్న సాహసఫలితమే. ఎందరెందరో మహానుభావాల్ని ఒకే వేదికపై ఆసీనుల్ని కావించడమొక విశేషం! ఆయన శైవగురు పీఠాధీశుడైనప్పటికినీ, తండ్రిగారి నుంచీ దత్తమైన శ్రీ సీతారామచంద్రారాధ్యుడు. శ్రీరామనవమి సందర్భంగా ఆయన శ్రీ సీతారామకల్యాణమును భక్తి ప్రపత్తులతో చేసి, 11 మంది వివిధ రంగాల ప్రతిభాశీలురకు సత్కార సత్కార్యక్రమం చేస్తారు. పూలదండ దుశ్శాలువా సత్కారంతోబాటు, రు. 25000 రూప్యములతో సత్కరించడం ఆయనకే చెల్లింది.

అతి నిరాడంబరత, అత్యంతమైన వాత్సల్యం, అనవరతమూ, ఆమోముపై చిద్విలాసం, పూర్ణశశాంకుని తొలి లేతకిరణాల్లా నెన్నుదుటిపై వీభూతిరేకలూ, వాటి మధ్య సూర్య బింబములా కుంకుమబొట్టూ చంద్రవంకీల్లా ధవళ శిరోజములూ, నాసికాగ్రము క్రింద తెల్లని తారకల్లాటి పలువరుసపై స్మితస్మితంగా జాలువారే చిరునగవూ, తెల్లని ఖద్దరు ధోవతీ, బిళ్ల పంచెకట్టూ, ఆపై ఖద్దరు లాల్చీ, పైన అంచుల కండువా చూస్తూంటే – పాత కాలపు ప్రాతఃస్మరణీయుడైన పండిత దిగ్గజమా– అనే దివ్యతలంపు కలుగుతుంది. మనం రెండు చేతులూ అప్రయత్నంగానే అంజలి ఘటిస్తాయ్.



కోస్తా ఆంధ్రా నీలిసాగరతీరంలోని భీమిలి (భీమునిపట్టణం) లోని ఆనందవనంలోని ఆయన ఆశ్రమం, రవీంద్ర కవిచంద్రుని శాంతినికేతనంలా ఉంటుంది. ఇటు వరంగల్లులోని కాకతీయ సామ్రాజ్య యశః కీర్తులతోనే మరో ఆశ్రమం– ఆయనకూ, ఆయన భక్తులకూ రెండు కళ్ళు.



భీమిలిలోని ఆనందనవనంలో కొల్హాపూరు మహాలక్ష్మికి ధీటుగా ఉండే మహాలక్ష్మి ఆలయం ఉన్నది. ఆ తోటలో నొకటి ఆరాధనాలయము ఆరాధనాలయుమలోని అందాల మహాలక్ష్మియని– ఓ పాతమధురగీతాన్ని పునః పునః ఆలపించాలి." ఇలా ఇలా సహస్రాధిక పుటలను బండెడు సిరాతో వ్రాయవచ్చు! కానీ అంతటి శక్తి నాకెక్కడిది?

సద్గురు శివానందమూర్తివర్యులకు భక్తులపై వివక్షతను చూపరు సరికదా సర్వజనులపై ప్రేమను చూపే ప్రత్యక్ష నిదర్శనమే భాగ్యనగరంలోని లలితకళా తోరణంలో సహస్రాధిక గళం సామూహిక వందన సమర్పణం చేసిన చందం అనూహ్యం, అద్భుతం, అమేయం.

సెగల, పొగలకూ గురియవుతున్న పగటివేళ– చక్కటి పన్నీటి వర్షం కురవడం, సభాప్రాంగణం నేలను చల్లబరచడం. ఒక్క శ్రీ సీతారామ కల్యాణ సందర్భంలోనే జరుగుతుంది. అలాటిది సద్గురు శ్రీ శివానందమూర్తుల గురువందన సమర్పణ ముందు ఆనందం కలిగించింది. సద్గురువులు ప్రకృతికి తల వొంచే సహృదయమనస్కులు. ఎవరు ఆహ్వానించారని వరుణదేవుడు వచ్చాడు! గురువర్యుల జనకులు శ్రీరామచరణ విధేయులు. తన ముందు శ్రీరామకల్యాణ వైభోగమును సాత్కారింప చేసుకున్నవారు! అట్టి జనకుల అనుగ్రహంకావచ్చు. సద్గురువులు శిష్యులందరిపై చూపే పుత్రవాత్సల్యం కావచ్చు.

ఈ సందర్భములో ఆదిశంకర భగవత్పాదుల జీవితంలోని ఓ శిష్యవాత్సల్యాన్ని ఉదాహరణంగా చెప్పుకోవలసి వున్నది. ఆదిశంకర భగవత్పాదుల శిష్యుడొకడు గంగానది ఆవలతీరమున గురుదర్శనం కోసం వేచి ఉన్నాడు. గంగ ఉరకలెత్తుతూ ప్రవహిస్తోంది. శంకరులు చూశారు. ఆ శిష్యుడు నీటిపై నడిచి రావడానికి– ఆ తీరాన్నుంచీ, ఈ తీరానికి పద్మాలు పరచి రమ్మన్నారు. శిష్యుడు తడబాటులేకుండా వచ్చాడు. ఆ శిష్యుడే పద్మపాదునిగా పిలువబడ్డాడు. నలుగు శిష్యుల్లో పద్మపాదుడొకరు. అలా శిష్య వాత్సల్యపు గురువు సద్గురు శివానందమూర్తి. అలా శివానందమూర్తి అనుగ్రహం పొందిన పద్మపాదులెందరో ఉన్నారు. వారు వేనకువేలు. వారందరూ గురువందనంలో పాల్గొన్న అపూర్వసంగమం. ఆనాటి అసంఖ్యాక జనుల గురు వందనం.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, శ్రీమాన్ ఎల్వీ సుబ్రహ్మణ్యం వంటి IAS అధికారులు, ఎం.వి. శాస్త్రి వంటి పత్రికా సంపాదకులు, శ్రీమల్లాది చన్ద్రశేఖరశాస్త్రి వంటి పౌరాణిక ప్రవచనోత్తములూ, పుల్లెల శ్రీరామచంద్రుడు వంటి గ్రంథకర్తలు వి. ఎస్సార్‌మూర్తివంటి ఆధ్యాత్మిక రచయితా వక్తలూ, సిరివెన్నెల సీతారామశాస్త్రి వంటి సినిమా సాహిత్యవేత్తలూ, టెలివిజన్ కార్యకర్తలూ, ఎందరో మహాత్ములు పాల్గొన్నవారిని ఉదహరించలేని ఈ కలం పేరుదహరించనివారి శాపానికి గురియవుతుందేమోనన్న భయంతో గురువుగారినీ, సభా కార్యకర్తల్నీ అభయమొసగమంటూ శుభమస్తు యని సకలజన సర్వేజన మంగళాశాసనము లర్థిస్తున్నాను. శుభమ్ భవతు! శ్రీ సద్గురు శివానందమూర్తి గురువుల అనుగ్రహ ప్రాప్తిరస్తు– నన్ను నేనే దీవించుకుంటున్నాను. ●







విశాఖలోని శ్రీ కామేశ్వరీ పీఠ ఆధ్వర్యాన
శ్రీశ్రీ కందుకూరి శివానందమూర్తుల అనుగ్రహం పొందాను.












ఏది సత్వర సమాచారానికి దూరభాషిణికీ దృశ్యదర్శనానికీ, యాంత్రిక పర అస్త్రంగా శస్త్రంగా, అణుఅస్త్రంగా, అంతరిక్ష పరిశోధనలుగా పనిచేస్తున్నదో, అదే పిల్లల్నీ యువతల్నీ, ఉద్యోగస్తుల్నీ, వృద్ధుల్నీ, కామ, క్రోధ, మద, మాత్సర్యాలకు కారణమవు తున్నది. ఇక 'రోబో'లు వస్తే మనుష్యులకు పనిలేకుండా పోతుంది. వందమంది చేసే పనిని ఒక యంత్రం చేస్తుంది. ఒక మంత్రం కూడా ప్రయోగించని నాశనాన్ని, తంత్రాలని ఈ శక్తి నాశనం చేస్తూంది.

క్షణంలో నిర్మించగల గోడలూ, గడపలూ, వాసాలు అంతస్థుల కంతస్థులుగల భవనాలు నిర్మించగల నిర్మించకలుగుతున్న పరిస్థితికి పురోగతి యెలా వచ్చిందో, అంతస్తుల కంతస్తులు గల భవనాలను ఒకచోట నుంచీ మరొక చోటుకి పునాదుల నుంచీ తరలించగల అధ్యయనం అలావచ్చింది. సెకనులోదాన్ని భస్మీపటలం చేయ గలుగు తున్నాం. భువిలో మందు పాతరలు పెడుతూ, అడవులను నరికివేస్తున్నాం. తీవ్రవాదులు అడవులకు వెడ్తున్నారు. క్రూరమృగాలు, విషనాగులు, జనారణ్యంలోకి వస్తున్నాయ్. ప్రజల్ను నిస్సహాయుల్ని చేస్తున్నాయ్. ఇరవై, పాతికేళ్లు నిండనివారు తీవ్రవాదులై వనాల్లో తిరుగుతున్నారు. వీరు క్రూర మృగాలకన్నా ప్రమాదస్తులు. ఇక మనం రాజకీయ పార్టీల ప్రమాదం గురించీ చెప్పనవసరం లేదు, శక్యమూ కాదు. పాడిపంటల వ్యవసాయం దేశ సంపద తరిగిపోతూంది. వ్యవసాయ కూలీలు దొరకక కేరళలో యాంత్రిక వ్యవసాయం చేస్తున్నారు. ఆఫీసు బాయిలు దొరకడం లేదు. ప్రేమ సంకేతాలు పెరిగాయ్. ఫేసుబుక్కులు పెరిగాయి. పరిశ్రమలూ, పరి శ్రమల కాలుష్యం పెరిగిపోతుంది. ప్రకృతీ జనితమైన ఏ ఆహార వస్తువులు భుజిద్దా మనినా, అవి రోగకారణమవుతున్నాయ్. సస్య శ్యామల పంటలు మందులతోనే పండుతున్నాయ్. సుజల సమృద్ధికరమైన మన దేశంలో మనం త్రాగు నీటిని కొనుక్కోవాల్సి వస్తూంది. నీళ్ళు కల్తీ, పాలు కల్తీ పెరిగింది.

మొబైల్‌ఫోన్లు, వచ్చిన తరువాత ఆన్‌లైన్ ప్రేమలూ, ఆన్‌లైన్ అంతర్జాతీయ, జాతీయ ద్రోహాలు ఎక్కువయ్యాయి. ప్రైవేటు చానల్స్ (దూరదర్శనములు) దగ్గరి దర్శనములైన తరువాత పిల్లలు ఇరవైనాలుగు గంటలూ టి.వీ.లకు అతుక్కుపోతున్నారు. నీతి విద్యలెప్పుడో పోయాయి. ఉపాధ్యాయులతోబాటు విద్యార్థులూ అవినీతి పరులవుతున్నారు. ఇహ స్త్రీజాతి అంత్యానికి అనేక అశ్లీల, దుర్మార్గత్వం ప్రబలి పోయింది. స్త్రీ, ఉద్యోగ నిమితార్థమో, రాజకీయ కారణత్వమూ తెలియదుగానీ, సాంప్రదాయ వాత్సల్యాన్ని చంపేసింది.


మానవ వికాసానికి దోహదపడవలసిన శాస్త్రము మానవ వినాశనానికి దోహద పడుతున్నది. ఇంకా చెప్పాలంటే మనసును 'మంచి'కి ఉపయోగపడకుండా మాంద్యాన్నీ, మృగత్వాన్నీ పెంచుతూన్నది. వర్ణవ్యవస్థలో కుల వ్యవస్థదూరి, వర్ణ సంక్రమం చేసింది. భూస్వాములు క్రింది వర్ణాలను అణచివేతకు ప్రయత్నించినపుడు, దళిత ఉద్యమం బయలుదేరి, సాధారణ వర్గాలపై తిరుగుబాటు చేయడం, ప్రాంతాల సంకుచిత ధోరణి, ప్రతీవిషయంలోను రాజకీయం చొరబడటంతో, విద్య, ఉపాది అందరికీ అందడం లేదు. అందిన విద్యలో నీతినియమ ధర్మాలు లేవు. తొలి భారత విద్యామంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ నిర్దేశించిన విద్యావిధానం మారిపో యింది. గోవు పొదుగుపాలను త్రాగుతూ, పొదుగునే త్రెంచాలనుకోవడం అమానుష మని భావించడం లేదు. ఎవరైనా హిందూ సనాతన ధర్మం విషయం మాట్లాడితే అది కాషాయం, మతతత్వమనే పేర్లు పెడుతున్నారు. ఆర్యధర్మంగల దేశంలో ఉంటూ ఆదేశ ధర్మాన్ని హేళన చేయడమేమంత ధర్మం? అసలీ లౌకికం, ప్రజా స్వామ్యం మూలమేమిటి సనాతన ధర్మమే కదా! సనాతన ధర్మమే హిందూ ధర్మం కదా! కాషయమంటూ హేళన చేయడమేమి సబబు? హిందూ ధర్మంలో కలిసి ఉండటం ఇష్టం లేనివారే విభజన సృష్టికర్తలన్నమాట. వివేచనం కోల్పోయిన వారనే మాట. విశ్వాసరహితులన్నమాట. ప్రజాస్వామ్యమంటే మూలం రామరాజ్యమే! అట్టి రామునికి మనదేశంలో స్థానం లేకుండా పోయింది. ముఖ్యంగా దక్షిణ భారతదేశం ఆనాటి దండకారాణ్యం. పధ్నాలుగువేల మంది రాక్షసులను సంహరించిన ఈ జనారణ్యంలో కొంతమంతి రాక్షసుల్ని రామచంద్రుడేవైనా కనికరించిగానీ, దాగు మాటునున్నవారిని గానీ విడిచిపెట్టినాడా అనే అనుమానం కల్గుతున్నది. భద్రాచలం మాది మాదంటూ కొట్లాడుకుంటున్నవారు అయోధ్యలో రామాలయం కట్టడానికి పోరాడరేవి! డిసెంబర్ 6 వచ్చిందంటే అంత భీతెందుకు? ఎన్ని ఆలయాలు కూల్చ బడ్డాయ్? ఎన్ని ఆలయాల మీద మసీదులు కట్టారు. అక్బరు, తానీషాలకున్న హిందూ ప్రేమ వీరికెందుకులేదు. వీరు భారతపౌరులని ఒకరైనా అనుకుంటున్నారా? ఒక్కసారి ఆలోచించండి. మనకు కావల్సింది అన్నవస్త్రాలు. మనకు కావల్సింది గ్రహ ప్రయాణములు కాదు, గృహవాసములు, తెల్లవారి కాలపు దాస్యపు తెల్లాంవిడ మన పెద్దమ్మ మనవారు ఇంటర్నెట్‌కు అతుక్కుపోతున్నారు. యువత మేల్కోవడంలేదు.




ఏమి ఖర్మము. ఉత్తరాలు లేవు. ఎస్.ఎమ్.ఎస్.లు తక్క పిలుపుల్లేవు! పెండ్లి చూపులు ఇంటర్నెట్‌లోనే! చావు వార్తలూ ఇంటర్‌నెట్‌లో వస్తున్నాయ్. 'రోబో'లు వస్తే ఎవరికీ పని ఉండదు.

## శ్రీ పదార్చన

– ఎస్. మునిసుందరం



బంగారు కొండగదే, సింగారం తేరుగదే
మామంగ మగడుగదే మురిపెంగా సూడరే...
గుండెదడలెందుకే, కండ్లారా సూడరే..
అలిమేలుకు అందమే, కలిమాయకునందకమే
కొనవవ్వుల సామిగదే కొసరి కొసరి సూడరే...
వడ్డీకాసులవాడే, నిధులున్న మొనగాడే
వద్దు వద్దన్న మంగను ముద్దులలో ముంచుతాడే...
నళినీ దళాక్షుడే, నయనానంద కరుడే
తనివితీరని అందం, తిరిగి తిరిగి సూడరే...

*Compliments from*
**Sri Krishna Bhat**
**When you come to Holy Pilgrimage Centre Tirupati & Tirumala**
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

**మాన్యశ్రీ మహనీయులైన శ్రీ గోటేటి శ్రీరామారావుగారికి సాదర సవినయనమశ్శతపురస్సరంగా వ్రాయునది.**

ఇవాళ మార్చి 7, ఇవాళ్లే ప్రముఖాంధ్ర మార్చి 2014 సంచిక నా చేతికందింది. పేజీ తిప్పంగానే ఈ రోజు మీ 82వ జన్మశుభదినమని కనిపించింది. ఒళ్లు పులకరించింది. ఈ వయసులో మీ రచన ఇంత ఒరవడితో ఉరవడితో ఉరుకులెత్తుతోందంటే, అదంతా ఆ ఏడుకొండలవాడి దయ గాక మరేమిటి? ఇలాంటి రచనా శక్తితో, యుక్తితో, ఆరోగ్యంతో, ఉత్సాహంతో ఉత్తేజితమైన నిండు నూట ఇరవైయేళ్ల జీవితాన్ని మీకు ఆ పరాత్పరుడు అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నాను. తెలుగు పత్రికలు చాలా ఉన్నాయి. వేటి గరిమ వాటికుంది. కానీ పాత తరాల అనర్ఘరత్నాలను కాలమనే సముద్రగర్భంనుంచీ ఏరుకువచ్చి, వాటిని దోసిళ్లకొద్దీ పాఠక దేవుళ్లకు పంచిపెట్టగల సత్తా గోటేటి కలానికి మాత్రమే వుంది. ప్రముఖాంధ్ర పుటలకు మాత్రమే వుంది. అంతేగాక, సమకాలీన సమాజంలోని సాంస్కృతిక, సామాజిక, సాహిత్య వైవిధ్యాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఖండఖండాంతరాంధ్రులకు అందించగల చేవ ప్రముఖాంధ్రకే వుంది. ఎక్కడో హైదరాబాదులో ఒక సామాన్య పండితుడికి సన్మానం జరిగితే, ఆ సభకు తనను పిలవకపోయినాసరే, ఆ వార్త తెలియంగానే తనంతట తానుగానే వివరాలను సేకరించి, ఆ వార్తను ప్రముఖంగా ప్రపంచానికంతటికీ అందించే సహృదయం, సౌహృదం, సంస్కారం ఎవరికి వుంటుంది?– ఒక్క గోటేటి శ్రీరాముడికి తప్ప!! 'రామో విగ్రహవాన్ మైత్రీ' అని కొత్త సూక్తికి పురుడుపోస్తోంది ఈ నెల ప్రముఖాంధ్ర సంచిక! ఇప్పటికి ప్రముఖాంధ్రకు ఇరవైయేళ్ళు నిండి, నిండు యౌవనంతో తొణికసలాడుతోంది. ఈ యౌవనానికి 82 ఏళ్ల శ్రీరామాలంబనమే అసలు కారణం. ఈ పత్రిక ప్రాభవము, దానికి మూలమైన శ్రీరామాలంబనము, నిత్యనూతనాలై, చిత్ర చిరంతనాలై శ్రీ దత్త సద్గురు కృపావర్షాభిరామాలై వర్ధిల్లుగాక. జయగురుదత్త

ఇట్లు, భవద్విధేయుడు

07.03.2014

**కుప్పా వేంకటకృష్ణమూర్తి**, భాగ్యనగరం

**త్రిపురనేని హనుమాన్‌చౌదరి శుభాకాంక్షలు!**

**మాననీయ గోటేటి శ్రీరామారావు గారూ,**

మార్చి 2014 ప్రముఖాంధ్ర సంచికలో నా ప్రస్తావన చేశారు. ధన్యవాదాలు.

ఈ ఉత్తరంతో మరికొంత సాహిత్యాన్ని పంపుచున్నాను. వీక్షింపగలరని ఆశిస్తున్నాను.

2014 లోక్‌సభ ఎన్నికలు, ధర్మాధర్మాల మధ్య జరుగబోయే కురుక్షేత్ర సంగ్రామం, నరేంద్ర మోడిగారు, ప్రధాని కాకపోతే, ఇటలీ విశ్వస్త తిరిగి అధినేత్రి అయితే భారతదేశం స్వపరిపాలనను శాశ్వతంగా కోల్పోతుంది. హైందవం అణగత్రొక్కబడుతుంది. ఈ ప్రమాదం జరుగకూడదని ప్రార్థిద్దాం, ప్రయత్నిద్దాం.

నరేంద్రమోడిగారిని, చంద్రబాబుగారినీ బహిరం గంగా, ఏకాంతంగా కల్పించి హితవు చెప్పాను. ఇతర మిత్రులతో కలసి, చంద్రబాబుగారికి భాజాపాతో కలిసి పోటీచేయండని పదేపదే చెబుతున్నాం. మీరు కూడా ఆయనకు వ్రాస్తే మాట్లాడితే మన ప్రయత్నం చేసిన వారమవుతాం.

భవదీయుడు

**డా॥ త్రిపురనేని హనుమాన్ చౌదరి**

## ప్రసిద్ధ రచయిత్రి డా॥ వాసా ప్రభావతి గారి శుభాశీస్సులు!



**డా॥** వాసా ప్రభావతిగారెన్నో రచనలు చేశారు. వారి పేరులోనే ప్రభా(వ)సమానం ఉదయస్తూంది. ఇంటిపేరు **వాసా**లోని వాసిష్టత ఉన్నది. ఆమెకు జరిగిన సత్కారాలు, పొందిన బిరుదములు చెప్పడానికి 'ప్రముఖాంధ్ర' పేజీలు చాలవు. అంత ప్రతిభగల ప్రభావతిగారి ఉత్తరం పరమానందకరమైనది. ఇసుమంతైనా గర్వం లేకపోవడం విశేషం. ఈ ప్రతిభామూర్తికి మా శుభాశీస్సులు.

**ప్రముఖాంధ్ర ఎడిటర్ గోటేటి శ్రీరామారావుగారికి నమస్సులు.**

ప్రముఖాంధ్ర పత్రిక 20 సం॥ జన్మదిన ఉత్సవాన్ని నిర్వహించుకునే శుభ సమయానికి నా కళాభినందనలు. అపురూపమైన పత్రిక ప్రముఖాంధ్ర. ఎన్నో పత్రికలు ఈ తెలుగునేలలో వర్ధిల్లుతున్నాయి. ఎందరో సంపాదకులు వెలసి ఉన్నారు. అయినా అన్ని పత్రికలలో ఒక అపురూపమైన పత్రికగా ప్రముఖాంధ్ర విరాజిల్లుతోంది. ఆ ఘనత సంపాదకులుగా శ్రీ రామారావుగారిదే! పత్రికలో ఎన్నో విషయాలు. ఎన్నో విశేషాలు, ఎన్నో అపురూప వ్యక్తుల జీవిత విశేషాలు, ఎందరో దేశ, విదేశ మహానుభావుల జీవిత విశేషాలు భక్తి, దేశభక్తి మరెన్నో విషయాలు ఈ పత్రికలో ప్రధాన పాత్ర వహిస్తాయి. అటు దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు, ప్రకాశం పంతులు వంటి దేశభక్తుల జీవిత విశేషాలు తెలియజేసే పత్రిక ఇది. వీరేశలింగం, గురజాడ వంటి సంఘసేవకుల విషయాలు ఇందులో చోటుచేసుకుంటాయి.

రామకృష్ణ పరమహంస, వివేకానందుడు వంటి మహాపురుషులను గురించేకాదు, చంద్రశేఖర భారతివంటి స్వామీజీల జీవిత విశేషాలు, జిల్లెల్లమూడి అమ్మవంటి మాతృమూర్తుల చరిత్రలు విప్పిచెప్పి జనులకు చైతన్యము కలిగించే పత్రిక ప్రముఖాంధ్ర, అటు వేంకటేశ్వరస్వామి, శ్రీశైలము మొదలగు క్షేత్రమహత్యాలను, భద్రాద్రి రాముడువంటి అవతారపురుషుల చరిత్రలు, పుణ్యక్షేత్రాలు, అన్నమయ్య, క్షేత్రయ్య, త్యాగరాజు వంటి మహా సంకీర్తనాచార్యుల జీవిత సంఘటనలు తెలియచెప్పే పత్రిక ఇది. అంతేకాదు. దేశంలో ఎందరో దాతలు, ఎందరో మహానుభావులు, విదేశాలలో ఎందరో ప్రసిద్ధిగాంచిన తెలుగువారు, వారిని గురించిన వివరాలు విశేషాలు ఈ పత్రికలో తప్ప మరెక్కడా చదవలేము. ఇది ఒక ఆధ్యాత్మిక పత్రిక, ఇది ఒక విశేష పత్రిక. చక్కటి ముఖచిత్రంతో సినీమా ప్రముఖుల వార్తా చిత్రాలతో అక్కినేని నాగేశ్వరరావు వంటి జ్ఞాపక చరిత్రలతో చిత్రింపబడిన విశేషపత్రిక. ఈ పత్రికకు మనసారా నా కళాభినందనలు అందజేస్తున్నారు. ఇంతటి విశేషమైన పత్రిక ప్రచురిస్తున్నందుకు గోటేటి శ్రీరామారావుగారికి నా శుభాభినందనలు

23.2.2014

నమస్సులతో వాసా ప్రభావతి


**దేశభాషలందు తెలుసు లెస్స!**

# జనని

సాంఘిక సాంస్కృతిక సమితి

వాసుకి నగర్, చెన్నై-118.

చెన్నై 1993

చెన్నై 1993

# ఉగాది శుభాకాంక్షలు

| డా॥ నిర్మలా పళనివేలు | గుడిమెట్ల చెన్నయ్య | కందిమళ్ల వెంకటేశ్వర్లు | మన్నవ గంగాధర్ ప్రసాద్ | డా॥ ఉప్పలదడియం వెంకటేశ్వర | పోపూరి విశ్వనాథ్ |
|---|---|---|---|---|---|
| అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి | కోశాధికారి | ఉపాధ్యక్షులు | సంయుక్త కార్యదర్శి | సలహాదారు |

**తెలుగుజాతి మనది- నిండుగ వెలుగు జాతి మనది! జై తెలుగుతల్లీ!**

# ఆంధ్రప్రదేశ్‌కు స్వస్తి పలికిన ఆనాటి కవుల కవితా ఝురి ఏమైంది?

**1956** నవంబరు ఒకటవ తేదీ ఆంధ్రులకు పర్వదినం. ఆ రోజు చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో లిఖింపదగిన రోజు. మాండలికాలల్లో తేడాలున్నప్పటికీ తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రప్రాంతాలలో మౌలికంగా మాట్లాడే భాష తెలుగు భాష కాబట్టి- మూడు ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్‌గా నామకరణం చేసి భారతదేశ చిత్రపటంలో ఆంధ్రులకు సముచిత స్థానాన్ని ఏర్పరచిన రోజు.

ఈ ఆంధ్రప్రదేశ్ అవతరణకి అన్ని రాజకీయ పార్టీలూ ముక్తకంఠంతో హర్షం ప్రకటించాయి. అన్ని వర్గాలవారూ ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. కవుల కలాలు కీర్తించాయి. చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిన ఆ రోజున కవులాలపించిన కవితా గాన ఝురి ఈ తరం తెలుగువారికి స్ఫూర్తినిస్తుందన్న ఆశాభావంతో ఇప్పుడు ప్రస్తావించడం జరుగుతోంది.

మునిత్రయ చరిత్రం రచించి ప్రఖ్యాతి గాంచిన శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు-

**ఉ: మంగళ మాంధ్ర మాత సమాన నయాంచితరీతి పాలనా,**
**భంగరమాసమేతకు అపరా రసాశ్రయ కావ్యభారతీ సంగీత కీర్తిపూతకు ప్రశస్త నదీజల పుష్యసర్వస స్యాంగణ భూతకు!**
**అప్రతిహాతాత్మజ; శౌర్య ధనానపేతకుక!**' అని ఆశీర్వదించారు.

వారి మంగళాశీస్సులతో ప్రారంభమైన కవితా గీతికలకు అనుశృతిగా ఎందరో కవులు ఆంధ్రాభ్యుదయాన్ని ఆశిస్తూ కవితా గానం చేశారు. ముందుగా మహాకవి శ్రీశ్రీ

**కదలవోయ్! కదలవోయ్! ఆంధ్రకుమారా!**
**నిద్ర వదలవోయ్! నవయుగం నిర్మింపసాగవోయ్!**
**సుదూరాల విశాలాంధ్ర విజయవాణి పిలచెనోయ్**
**జనులంతా ఒకటనీ - జగమంతా చాటవోయ్**
**కారు మొగలుబారు కొసల - కాంతి రేఖ చూడవోయ్**
**కలహాలను విస్మరించి - శాంతి గీతి పాడవోయ్**- అన్నారు.


కలహాలు ఏ రూపంలో ఉన్నా అవి సౌహార్ద్రానికీ, శాంతికీ విఘాతం కలిగిస్తాయి. సమాజం సహజీవనంతో సామరస్యంగా ఉండాలని ఏ కవి అభిలషించడు? శ్రీశ్రీగారు ఆంధ్రులంతా శాంతిగీతం ఆలపించాలని బర్మాలో వున్న ప్రముఖ కవి శ్రీ వల్లి భాస్కరరావుగారిలా అన్నారు.



శ్రీశ్రీ

**కదులుతుంది - కదలుతుంది**
**విశాలాంధ్ర రథం**
**తెలుగుబిడ్డ ప్రతి ఒక్కడూ - రథసారథి! నిజం!**
**తెలుగు ప్రజల నలువదేండ్ల**
**తపోఫలం చెల్లీ-**
**పొట్టిరాము గట్టిదీక్ష మరువలేము తల్లీ!**
**కుల బేధం కాల్చి, కూల్చి సమధర్మం తెమ్మురా**
**ఆనాడే జాతికంత హాయి గూర్చు నమ్మురా!**

అంటూ కులభేదాలని నిర్మూలించాలని ఆకాంక్షించారు. తెలంగాణా ప్రాంతానికి చిరపరచితుడైన ప్రఖ్యాతి గాంచిన కవి శ్రీ కాళోజీ నారాయణరావుగారు. ఆంధ్రుల ఆస్థాన కవి అయిన డా॥ దాశరథి-



కాళోజీ

**సీ:- ఒక వైపు కృష్ణవేణిక ఉబ్బితబ్బిబ్బు**
**లైసాగి తెనుగింట సేనపెట్ట**
**ఒకక్రేవ గోదావరికి హర్షలహరిక**
**నాట్యంబు ప్రెన్నందనమ్ము కూర్చ-**
**ఒక ప్రక్క తుంగభద్రకు చాయవెన్నెల**
**కెరటాలు తెలుగు సంబరము చేర్చ-**
**ఒకదారి మంజీర చికపికనడకతో**
**తెలుగుతల్లికి తరి తీపుసేయ-**
**సుజలయై తెలుగుతల్లి సంశోభిలంగ**
**సుఫలయై తెలుగుధాత్రి విస్ఫూర్తి చెంద**
**బిరుదుపురి నుండి బంగాబ్ది వేల దాక**
**ఏకమైపోయె తెలుగువారిల్లు నేడు-**

అంటూ అన్ని జీవనదులూ- ఈ ఆంధ్రప్రదేశ్ అవతరణతో ఏకమైపోయాయన్న ఆనందాన్ని, అదేవిధంగా వివిధ జాతులు కూడా తెలుగునాట ఏకమై ఐక్యతా భావాల్ని అలవర్చుకోవాలనే సందేశాన్ని అందిస్తూ తమకవితలో హృద్యంగా మన తెలుగునేలపై పరవళ్లు తొక్కేది క్షిప్తం నదులని గుర్తుచేశారు. తమ కవితలో డా॥ దాశరథి!

**'తెలుగన్ని విద్దెలను గరిపెడు బాసగా**
**అయిన నాడు మనది తెనుగునాడు-**
**పనిమంతుదెవ్వడును ఏలిమికిని గురికాని వాడు- మనది తెనుగునాడు**
**భారతీవని ప్రగతిభావనా బలముతో మెలగునాడు మనది తెలుగునాడు**
**ఆంధ్రాభ్యుదయమ్ము అందరమేలు గన్ననాడు మనది తెలుగునాడు**
**మనిషి మనిషిగ బ్రతుక వీలు సౌకర్యమ్ము ఉన్ననాడు మనది తెలుగునాడు**

అంటూ ప్రతీ మనిషీకి ఏదో ఇంత పని దొరికి హాయిగా బ్రతికే, వీలు సౌకర్యం ఉండాలిని కాంక్షిస్తూ- ఆంధ్రాభ్యుదయంతో అందరిమేలు తెలుగునాట కలగాలని అభిలషించారు.

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, ముక్కోటి ఆంధ్రులకు సుపరిచితులైన సుప్రసిద్ధ కవి డా॥ సి. నారాయణరెడ్డిగారు.

**ఎడద ఒకుమ్మడిగా పాలకడలియై కరళ్లు దొక్కె**
**ఎన్ని యుగమ్ములు మారిన పున్నెపుటనుభావమ్మిది**
**దొరలిన మన్మానసదుగ్ధసాగరోర్ములలో**
**గొంతులు సవరించుకొను / త్రికోటి కచ్ఛపులు మహతులు**
**నవాంధ్రావతరణావసర విభాతచ్ఛవి నైతిని**

అయితి సుమా నేనే 'నాగార్జున సాగర్' వైతిని అన్నారు.

డా॥ సి. నారాయణరెడ్డిగారు క్రాంత దర్శి భవిష్యత్తులో నాగార్జున సాగర్ "ఆంధ్రుల వరాల పంట' అవుతుందన్నారు. ఆనాడే పసిగట్టిన మహామేధావి. కవివాక్కు బ్రహ్మావాక్కు అవుతుందనడానికి నిదర్శనం.

డాక్టరు పల్లా దుర్గయ్యగారు-

**"నాలుగుకోట్ల తెల్గువదనమ్ములు నల్వది యేండ్ల నుండి, యే**
**కాలముకోసమై తెరవు కన్ను కాయలుకాయ, సంశయా**
**లోల విలోకనమ్ముల వెలుంగులు దిక్కులు చూచు, ఆ ఉషః**
**కాల శుభోదయమ్ము కడుకన్నుల పున్నమియై రహించెదున్"** అన్నారు. ఎన్ని సంవత్సరాల నుండి ఆంధ్రులు ఎదురుచూశారు. రాష్ట్ర షష్టిపూర్తి కాకుండా విభజింప బడింది. ●

Beautiful City - Beautiful Hotel




Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

# సీఎం-కేరెడ్డి త్రిసంగ సంగమం విజయవంతమైంది




**15 వేల గొంతులు ఏకస్వరమయ్యాయి! తెలుగు వెలుగు కొణిజేటి రోశయ్య కోటికాంతుల వెలుగయ్యాడు! న్యాయమూర్తి చలమేశ్వరుడు సభను స్పందింపచేసారు. స్వరమాధురి ఆనంద్ స్వరములు వినిపించి, ముత్యాలసరములను వినిపించాడు. అహో సీ.ఎంకే- నీవు పదవులలంకరించిన సీ.ఎమ్మవయ్యా! అయ్యా! ఏమని వర్ణింతు నీ పట్టుదల, ఓరిమి! తెలుగు తమిళ సంఘముల కలిమి, గరిమ, ఫలించునిది సత్యము! అన్ని తెలుగు సంఘముల నొకటి చేసి, గొంతు కలిపిన మిమ్ము, తెలుగు తల్లి మీకు మల్లెపూదండ వేయాలి! ఈ దీక్ష సాగించు, కొనసాగించుయ్య - సి.ఎం.కె. ముందు కృష్ణ చంద్రమా!**







## అభినందన నందవనములు శ్రీ రామాఢ్యునికిన్!

సహృదయ సార్వభౌములు, వింశతివర్ష విరాజిత 'ప్రముఖాంధ్ర' మానసపుత్రికా పిత, పత్రికాధినేత, విలక్షణ, లక్షణ, తాత్త్విక రచయిత, ఆధ్యాత్మికవేత్త, శ్రీరామతత్త్వ ఆవిష్కర్త బ్రహ్మశ్రీ శ్రీరామారావుగారి సన్నిధిలో శ్రీ సీతారామ శ్రీ చరణ స్మరణ పూర్వక జన్మదిన శుభాభివందన, మఙ్గళ అభినందన చందన శ్రీకరములను ఆకాంక్షిస్తూ దాసుడు విజయరాఘవుడు: 'అల్పాక్షర రమణీయం యౌ కథయతి నిశ్చితం సఖలు వాగ్మీ'- క్లుప్తసుందరంగా మహావిషయాలను అభివ్యక్తీకరణం చేయడం ప్రముఖాంధ్ర ప్రత్యేక లక్షణం. అలాగే 'దత్తాతేన కవిభ్యః, పృథ్వీ సకాల2పి కనక సంపూర్ణా! దివ్యాం సుకావ్యరచనాం, క్రమం కవీనాంచమో విజానతి'- (భోజరాజీయం) - అన్నట్లు కవుల రచనా వైచిత్రిని, ఫణితిని తెలిసిన రసజ్ఞునికి తన జ్ఞానాన్ని ఎంతపంచినా, తృప్తి చెందదట! తమదీ అలాంటి ప్రవృత్తే కావడం విశేషం. దాదాపు 20 ఏళ్లపాటు అవిశ్రాంతంగా తమ పుత్రిక వంటి పత్రికను చక్కగా నడిపిస్తున్నారు. సాంస్కృతిక, సామాజిక, రాజకీయ, ధార్మిక, లౌకిక, పాలౌకిక విషయాలను స్పృశిస్తూ ప్రతి పాఠకునికి ఏదో ఒక అంశం ఆప్యాయంగా ఉండేలా మలచగల చతురాస్యులు తమరు. మీ జన్మదినం మీ ఆరాధకులమైన మాదృశులకు పర్వదినం. సర్వశుభావహం! సప్తగిరి సామ్రాజ్యసార్వభౌములైన శ్రీశ్రీనివాసమహా ప్రభువుల వారి అక్ష యానుగ్రహ కటాక్షవీక్షణాల హరులలోని నిత్యశుభస్నాతులై, శతవర్షశేఖరులుగావాలని ఆకాంక్షిస్తూ, మీ వాడు....

**విజయరాఘవాచార్యులు**



# అన్నం పరమాన్నం - అన్నంతోనే మనిషి జీవిస్తున్నాడు!! - శ్రీకృష్ణ ఉవాచ

## - పరంధాముని సంకల్ప విరుద్ధంగా ప్రభుత్వాలు ప్రజలకు అన్నం లేకుండా చేయడమెంత పాపం -

బ్రిటిషువారు పాలించినంత కాలమూ ప్రజలకు అన్న దరిద్రం రాలేదు. ఒక రూపాయి యిస్తే కుంచానికి పైగా ముత్యాలు వంటి బియ్యం దొరికేవి. డబ్బున్నవారు మేలు రకం బియ్యం తినినా, లేనివారు కొంచెం ముతకగా ఉన్న బియ్యం తినేవారు. చాలా మంది బియ్యమే కొనేవారు కాదు. వరిధాన్యం పంట చేతికందిన రోజుననే–కూలీలకు, ఊరిలోని ఉపాధ్యాయులకు, చిన్నాచితక ఉద్యోగులకూ ఉచితంగానే బియ్యం, ధాన్యం, పండిన పప్పు ధాన్యాలను గ్రామాల్లోని వారికి ఉచితంగా 'ఈనాము'గా పంపేవాడు, కూరగాయలు పంపాడు.

అలాటి స్వర్ణయుగమ్మీద ఇనపగజ్జెల గుర్రం ఎక్కింది. త్యాగపరులైన నాయకులు పోయి భోగపరులైన నాయకులు రథం యెక్కారు. అప్పట్నుంచే ప్రజలకు అన్న కష్టం వచ్చింది. రూ.50లకు మించిన ధర కిలో బియ్యానికి పలుకుతున్నది. పప్పు ధాన్యాలు కిలో ధర రూ.100లకు మించి పోయింది. కాయగూరలు రూ.60, 70లు కొనుక్కునే దౌర్భాగ్యస్థితికి వచ్చింది. పేదలకు గంజినీళ్లు సహితమూ దొరకడం లేదు. ఉప్పు నిప్పయ్యింది. అక్కణ్ణుంచే అసలు దరిద్రం ప్రారంభమైంది. అందుకే గాంధీగారు స్వాతంత్ర్య సమరం చేసిన కాంగ్రెస్‌ను పాలనవైపు దృష్టి సారించవద్దన్నారు. గాంధీలు పేరు చెప్పి, చెట్టుకాయలమ్మకునే గాంధీలు వస్తారని ఆయనకూ తెలుసు.

**ఏ**ది వ్రాస్తున్ననూ – ఆ వాణి, ఆ బాణీ నాది కాదు. సరస్వతీ సంకల్పం. పరమేశ్వరానుగ్రహం! కలానికి వ్రాసే శక్తి ఉన్ననూ కరానికి శక్తిలేదు.

నాకొఅకై అడగనిది – ప్రముఖాంధ్ర అడిగింపజేస్తున్నది. అడిగినంత సులభంగా ఇచ్చే (వాడు) దాత సులభంగా యివ్వడు. 'విధాతనే నమ్ముకున్నాను. విధి వ్రాత ఉన్నంతవరకూ వ్రాస్తాను. ఆదరనిరాదరణలు మీ హక్కు నిదురపోయినవానికన్నా – నిదుర నటిస్తున్న వాని లేపలేరుగా!

- ✪ **వేదన ఒక్కటే ఉందనుకొన్నాను! ఆవేదన కూడా వెంబడిస్తున్నది!**
- ✪ **ప్రార్థనతో సమస్త సంకటములూ తొలగిపోతాయనుకున్నాను; ప్రారబ్ధము కూడా తోడయ్యా నంటుంది!**
- ✪ **వయస్సు ఒకటే భారమనుకున్నాను; ఉషస్సులో లేవడం కష్టమని పిస్తున్నది!**
- ✪ **చీకటి కష్టమనుకున్నాను. పెనుచీకటి యెంత కష్టమో ఊహించలేదు.**
- ✪ **చెన్నపట్నం వచ్చిన కొత్తలో ఒంటరితనం భేష్ అని పించింది, ఇప్పటి ఒంటరితనం 'అబ్బా' అనిపిస్తున్నది!**


*We Provide your comfortable Stay and Tasty Food Hospitality*

**Bhimas Deluxe Hotel**

**(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)**

**34-38, G.Car Street (Near Railway Station), TIRUPATI - 517 501 (A.P.)**
**Phone : 0877-2225521, 6669199, Fax : 2225471**
**Website : www.bhimasdeluxehotels.com**
**E-mail : bhimasdeluxe@rediffmail.com**


**శ్లో॥ అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్న సంభవః!**
**యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మ సముద్భవః!**

ప్రాణులు (ఇక్కడ మనుష్యులని చెప్పుకోవలాలి) అన్నము నుండీ (అన్నము కొఅకు) జన్మిస్తున్నాయ్. ఆ అన్నోత్పత్తి వర్షము కురిసి, పంటలు పండడంతో కలుగుతున్నది. ఆ వర్షములు యజ్ఞహోమము మేఘములను స్పృశించడంతో వర్షములు కురుస్తున్నవి. ఈ యజ్ఞములు వేదమంత్రానుష్టానంతో జరుగుతున్నాయి. ఈ వేదములు పరమాత్ముని నుండీ ఉద్భవించడం జరిగింది. సర్వ వ్యాప్తితుడైన భగవంతుడు సర్వదా యజ్ఞములందే ప్రతిష్ఠుడై ఉంటాడు.

నా చిన్నతనంలో నా తల్లీ, ఇరుగుపొరుగు తల్లులూ, కాళ్ళపై కూర్చోబెట్టుకుని నీళ్లుపోస్తున్నపుడూ, తరువాత – యజ్ఞంచేస్తే గిద్దెడు నెయ్యి, మళ్లీ చేస్తే మానెడు నెయ్యి అని పాడుతూ ఏడుపునాపించేవారు. ఇప్పుడు గిద్దెలూ శేర్లూ విద్యావిధాన మార్పులో పోయాయి. కానీ వర్షం యెలా పుడుతున్నదీ? అన్నం కోసం పంట యెలా వస్తున్నదీ చెప్పడానికి ఈ సత్యం వివరణకు ఇంకో పాట కూడా ఉన్నది!

**వానల్లు కురవాలి! వరిచేలు పండాలి!**

**మా అమ్మ వండాలి! మా కడుపు నిండాలి**–ఎవరికైనా ఈ పాటలు వస్తేగా? పస్తులుతో పడుకోకుండా పొట్టకు అన్నము దొరికే విధానం ఆలోచించండి. ప్రభుత్వం, నాయకులూ పస్తులకు వత్తాసు పలుకుతున్నారని గ్రహించండి.

# ఆంధ్రరాష్ట్రం విభజింపబడడంతో కలిసుంటే కలదు కలహం అను నినాదం పుట్టింది!!

**ఎ**క్కడ స్వర్గంలో ఉన్నాడో సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారు 500 సంస్థానాల మేరకు ఉన్న పాలకులను ఒకే హిందూస్థానంగా ఉండేట్టు చేసిన **కలసికట్టు రాయుడు!** ఏ వొక్కపార్టీ ఆయన్ను తమవాడని చెప్పుకోవడం పాడి కాదు. ఆయన కలిసికట్టు విధానానిని **'పాడి'** కట్టినవారిని నిరోధించండి! విరోధించండి!

ఆంధ్రరాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ యేర్పడినప్పట్నుంచీ విభజన నినాదం పోరాటం ఆరాటం అవిశ్రాంతంగా జరిగింది. మాతృభాషయిన తెలుగు భాష ఆంధ్రరాష్ట్రంలో హరింపబడుతూ వచ్చింది. అప్పట్నుంచే ఆంధ్ర ప్రజల కోరల నుంచి విషజ్వాలలు చిమ్మినవి. ఉమ్మడి కుటుంబాలను చెరిపేసింది. గ్రామవ్యవస్థను రూపుమాపింది. ఇప్పుడే నాయకులు ఏ రోజున ఏ పార్టీ జెండా పడతారో ప్రజలకు తెలియని అయోమయ స్థితి అనడం కన్నా అధ్వాన్నస్థితి అని అనాలి. ప్రజలు చిక్కటి చీకటిలో ఉన్నారు. ప్రతీ ఒకడూ – నేను ముఖ్యమంత్రినైతే – అంటున్నారు. అయితే ఏం చేస్తారు! అన్నార్తులకు అన్నం పెడతారా? మాతృభాషను పెల్లుబికేట్టు చేస్తారా! ఎకరా ఆస్తి కూడా లేని వారంతా వందల ఎకరాలు, కోట్ల కొద్దీ ఆస్తిని యెలా సంపాదించారు? ఓ వందమంది అన్నార్తులకైనా అన్నం పెడతారా! ముందు మీ ఆస్తులను ప్రజలకు పంచి మాట్లాడండి!

ఏ ఒక్కడైనా ఈ మాటలను ఏ నాయకుణ్ణయినా అడగగలుగుతారా? అడగండి చూద్దాం. దేశాన్ని మ్రింగేసిన ఓ కుటుంబ వారసత్వానికి దాసులమై అమ్మా! అమ్మా– అంటూ అడుగులకు మడుగులొత్తే మీరేంవి నాయకులూ, మీరేంవి పౌరులు? మీకు ఎవరికి ఓటువేయాలో తెలియదు. మీ భవిష్యత్తేవింటో తెలియదు. మీరందరూ పోయి, కొత్త రక్తం రావాలి. వస్తారో లేదో తెలియని సంధ్య సమయమిది. రాష్ట్ర విభజననైనా భరించగలం! తెలుగు తల్లి – రెండు తల్లులుగా 'చీలడం' భయంకరం!!

**అసతోమా సద్గమయా తమ సోమా జ్యోతిర్గమయా**
**జీవితమంతా చీకటి మయం చేసుకోకుమయా!**



ఏమున్నది మాలతీ మాధవీలతా! తనడెందమేదో- ప్రేమతో కందిన దని అన్నదా?'- అంటూ ఊహ తెలియని వయసులో- 72 ఏండ్ల క్రితం వ్రాసినా నా మనఃఫలకంలో - ఈ పాట ఓ మూల పల్లవిస్తూనే ఉన్నది! పల్లవి తక్క అనుపల్లవి, చరణాలెక్కడా పరిఢవిల్లలేదు.

ఆనంద్ - సుజాత దంపతులైన తరువాత నా స్వరపేటికను చించుకుని ఈ గళద్వయ స్వరమాధురి కోసం, హృదయం చీల్చుకుని ఈ మాధురీఝరిని జ్వలింపచేసింది. ఆనందుడెన్నివేల పాటల్ని ఎన్నివేల వేదికలపై ఆలాపించాడో అతనికీ తెలియదు. ఎన్నెన్ని గళధారుల్ని పరిచయం చేసాడన్నదీ అతగాడు లెఖ్ఖగట్టలేదు. లెక్కలేనన్ని గళాలకు 'స్వరమాధురీ' వేదిక చేసిందని తెలియదు. 'ఘంటసాల' అంటే అతని 'కంఠసాల'కు ప్రాణం. మా పెద్దబ్బాయి పెళ్ళిలో అతని స్వరమాధురిని వినిపింపచేసిన జ్ఞాపకం! అప్పటికి సుజాత అతనితో జత కట్టిందో లేదో అ-జ్ఞాపకం!

## మానవతా గుణం కలవాడు ఏ రంగంలోనైనా రాణిస్తాడు!

# ఆనంద్ జీవితం నవనవోన్వేషంగా విల్లసిల్లడానికతని మంచి మనసే!

సినిమా రంగంలో రాణించాలంటే 'లక్' అదృష్టం ఒక్కటే చాలదు. అనితరమైన కృషి ఉండాలి. ఎదిగేకొద్దీ ఒదిగే స్వభావం ఉండాలి. ఎక్కడో ఘంటసాల, వేణు, ఎం.ఎస్. విశ్వనాథం, సినిమారంగం సుగుణశీల సుశీల వంటివారు సుదీర్ఘకాలం సినిమా రంగంలో విఖ్యాతి నొందడానికి ఎంతో కృషి చేసారు. ఏనాడో ఘంటసాలతో వంతగలిపిన పి.లీల స్థానానికి ఎవరైనా వచ్చి సుదీర్ఘంగా అన్ని భాషల్లోనూ మమేకమై ఈనాటికి పాడేవారున్నారా అని ప్రశ్నించుకుంటే పి. సుశీలయని ఠక్కున చెప్పగలం. గళం కానీ, ఆమె ముఖ కవళికలు గానీ మనుష్యులతో మమేకమయ్యే తత్వంగానీ పి.సుశీలకే చెందుతుంది. ఆమె అంటే నాకెంతో గౌరవం. వాత్సల్యం, ప్రేమ, ఆడ పడుచులా అభిమానిస్తాను. 75 సం॥మ్ముల వయసులో కూడా ఆమె గళం మారలేదు. స్వభావంలో మార్పులేదు. ఈర్ష్య లేదు. ఇంతిస్తేగానీ పాడననే నిబంధనలేదు. పసిపిల్లలాంటి మనసు, పసిడి ముత్యాలు రాలేటి నవ్వు.

ఇలాంటి మనస్సున్న గాయనీగాయకుల కాలంలో ప్రవేశించాడు జి.ఆనంద్. వయసులో నాకన్నా చిన్నయినా, నన్ను అభిమానించేవాడు. తనకుతానుగా సినీ రంగంలో ఓ ధృవతారగా నిలిచినవాడు జి.ఆనంద్. ఆయన్ను అందరూ అందరి వాడనుకొన్నవారే! ఆయనకు వలసినంత ప్రోత్సాహం సినిమా రంగం యివ్వలేదు. అతను నిరుత్సాహపడలేదు. స్వయంకృషిని నమ్ముకున్నాడు.

1978లో సినిమాల్లో పాడిస్తానని కె.వి. మహాదేవన్ పిలిచారు. మహాదేవన్ మాటపై భరోసావేసి ఆనంద్ మద్రాసు వచ్చారు. కానీ సంగీతదర్శకుడు కోదండపాణి 'పండంటి కాపురం'లో నేపథ్యగాయకునిగా అవకాశం యిచ్చారు. కోదండపాణి హస్తవాసి చాలా మంచిది. వెంటనే 'వింత ఇల్లు – సంతగోల'లో రెండు పాటలను పి. సుశీల, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంతో కలిసి పాడించారు. అసలు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంకు తొలి అవకాశం యిచ్చినదీ కూడా ఎస్.పి. కోదండపాణే!

కోదండపాణి ప్రోత్సాహంతో తెలుగు సినిమా రంగ సంగీతరంగంలో ఎదిగినవాడై, జి. ఆనంద్ తన స్వరమాధుర్యానికో ప్రత్యేకత కల్పించుకున్నవాడు. 'స్వరమాధురి' యనే స్వంత కచేరీ సంస్థను స్థాపించి ఏడెనిమిదివేల సంగీత సభలు నిర్వహించారు.

ఆనంద్‌కు భేషజాలు లేవు. ఆ పేరేముహూర్తాన పెద్దలు పెట్టారో తెలియదుగానీ, – ఎప్పుడూ ఎవ్వరు పలుకరించినా ఆనందకందితమైన మోముతోనే మాట్లాడడం ఆనంద్ ఘన (జి.కి ప్రతిగా వాడాను) ఆనంద సంభరితునిగా గరిష్టమైన కలిమి మనసులో ప్రతిస్పందిస్తాడు. ఆయన సంస్థ 'స్వరమాధురి'లో పాడే, పాడించే పాటలన్నీ ఆనందసంభరితమైన ఖుషీఖుషీగానే ఉంటాయ్. ఆనంద్ ఘంటసాల పాటలనే ఎక్కువగా పాడతాడు, పాడిస్తాడు, పాడుతూ పాడుతూ పరవశిస్తాడు. ఎంతోమంది కొత్త కొత్త గాయక, గాయనీమణులను 'స్వరమాధురి' ద్వారా పరిచయం చేసిన గానదానహృదయుడు. ఆయన 'స్వరమాధురి'లో పాడినవారు అపర ఘంటసాల యని అనిపించుకోవడం విన్నాను. కానీ వందలకొలదీ ఘంటసాలవారి పాటలను పాడిన ఆనంద్ గొంతు ఘంటసాల పాడిన సున్నితంగా సుమధురంగా, తాదాత్మత చెందుతూ పాడిననూ తానెపుడూ అపరఘంటసాలయని పిలిపించుకో లేదు. ఆ 'పేరు' విలువను అలాగే ఉంచి, ఆయన బాణీలో పాటలు పాడుతూ (పాడుతా తియ్యగా పాడుతా – కమ్మగా నిదురపో తల్లిలా)న్నపుడు ఘంటసాల అతనిలో పరకాయప్రవేశం చేసాడా అన్నట్లుంటుంది. ఇక్కడ మరో విషయం కూడా ముచ్చటించకపోతే ఈ వ్యాసానికి లోటు చేసినవాడనవుతాను. ఘంటసాల యెలా మంచి స్వరంలో ఆలపిస్తూ  ఎందరు గాయని గాయకుల్ని సినీ రంగానికి పరిచయం చేశాడో, అలా మంచి మనసుతో సహగాయకులను ప్రోత్సహించేవాడు. తాను సంగీత దర్శకత్వం వహించిన చిత్రాల్లో తాను పాడకల్గిన పాటలున్నప్పటికినీ అప్పుడున్న మాధవపెద్ది, పిఠాపురం, వర్మ, పట్టాభి భాగవతార్‌వంటి వాళ్లను కూడా ప్రోత్సహించే మేలిమిగుణాన్ని ఘంటసాల నుంచీ ఆనంద్ గుత్తకు తీసుకున్నాడు.

ఘంటసాల పాటకుగానీ, మంచిగుణాన్ని గానీ 'రీప్లేసు' పూరించగల వారెలా లేరో. జి. ఆనంద్ స్వరార్చన, సహగాయకుల ఎదుగుదలకు కృషి చేసే తపనను కూడా 'రీప్లేసు' 'పూరించే' వారు లేరు – అనునది యిక్కడ నొక్కినొక్కి ఘాటుగా, నీటుగా, ధీటుగా చెప్పాలి. అలా చెప్పాలనే కాబోలు పింగళి నాగేంద్రరావుగారు 'ఎంత ఘాటు ప్రేమయో' అనే అపూర్వ పదాన్ని ప్రయోగించారు. ఈ పదం మీ్మద కదం తొక్కినవారూ ఉన్నారు. పేరడీలు వ్రాసినవారూ ఉన్నారు. ఎంతఘాటు ప్రేమయో, ఎంత లేటు వయసులో అని ఎవరో కవి పేరడీ వ్రాసారు. పేరడీ అంటే ఏఁవిటండీ అని అడిగారు. పలుకుబడిగల పదానికి ప్రయోగించే ఉలుకుబడి పదం అన్నాను. నిజానికి ఆంగ్లపు మాట వ్యంగ్యానికి తొణక. అప్రస్తుతమైనను సందర్భాన్ని వినియోగించుకోవడం నా సహజనైజం.

ఏడెనిమిదివేల గాన కచేరేల గానయజ్ఞం చేసిన గాన ఘనాపాటి 'ఆనంద్' అనడం అత్యుక్తి కాదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 20 పర్యాయములు పర్యటనలు చేసి, 'స్వరమాధురి' కొక ప్రత్యేకతను సంతరించుకోవడం సామాన్య విషయం కాదు. ఈ మధ్యకూడా 'తెలుగు త్రిసంగ మహోత్సవంలో కచేరీచేసి వేలమందిని సంతోషపరచిన యీ శ్రీకాకుళం బుల్లోడు సుందర స్వరమాధురి కల వాడనే పేరుతెచ్చుకవోడమేగాకుండా ఎంతోమంది అమెచ్చూర్ గాయకులను పరి చయం చేసిన ఘనతకూడా ఆనంద్‌కే దక్కుతుంది. తండ్రి చంద్రశేఖరరావు గాయ కుడూ, గొప్ప పౌరాణిక నాటక నటుడు కావడం కూడా ఆనంద్ ఆయన కళా వారసత్వాన్ని పుచ్చుకున్నట్లయింది. ఆనంద్ సతీమణి సుజాత కూడా మంచి గాయని కావడం ఒకే తీగ పూవులుగా పొత్తు పొంతనగా ఉన్నది. వారిది ప్రేమ వివాహం. 1978లో వివాహాన్ని గుళ్లోపెళ్లిగా చేసుకున్నారు. 'జగమేమాయ' చిత్రంలో గాయనిగా, 'తీర్పు', 'అన్నదమ్ముల కథ' తెలుగు చిత్రాల్లోనూ, తమిళ, మలయాళ చిత్రాల్లో నాయి కగా నటించిన నేర్పు ఉన్నది. ఆనంద్‌లానే అణకువ, వినయం, విధేయతలు గల గృహిణి. గాయనీమణి. ఈ స్వరగాత్ర జంటను మనసారా ఆశీర్వ దిస్తూ, మరో ఏడువేల పాటలను పాడి, రెండు సప్తదశాబ్దముల కీర్తి పొందాలని ఆశీర్వదిస్తున్నాను.



# వెండితెర బంగారం

## అంజలీదేవి నయగారం!



తీయని వెన్నెల రేయీ! ఎడబాయని చిన్నెల హాయీ! ఓ రసపాయి నటనమే బ్రతుకోయీ అన్నారు సముద్రాల రాఘవాచార్య. ఊగేపూలలోనా మునుసాగే అలలోనా, చెలరేగేగాలిలో – నా కాలి మువ్వలలో! ఏఁవి పదాలు ఏఁవిరచన పాడని పెదాల మధురిములు పెదవులు కదపిన సుందరాగంగని ఇపుడు చూడగలమా?

'పెళ్లిసందడి' (1958) చిత్రంలోని అంజలీదేవి చిత్రమిది. అప్పటికామె వయస్సు 30. బాల్యంలో అంజమ్మగా, రంగస్థలంపై అంజనీకుమారిగా, వెండితెరపై అంజలీదేవిగా వెలుగొందిన ఈ అభినేత్రి ఒక తరం కుర్రకారుని మంత్రముగ్ధుల్ని చేసిన 'స్వప్నసుందరి', 'సువర్ణసుందరి'. 'లవకుశ'తో కలియుగ 'సీతమ్మ'గా నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత వదినగా అమ్మగా, మామ్మగా ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయారు.

కలికితురాయి లాంటి 'సీత' పాత్ర వలన తెలుగు నాట ఎక్కడ అడుగుపెట్టినా ఆమెకు పాదాభివందనాలు చేసి, పసుపుకుంకుమలు, చీరసారెలు ఇచ్చి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఆ తర్వాత బి.ఎన్. రెడ్డి రంగుల రాట్నం'లో 'అమ్మ'గా ప్రేక్షకుల మనస్సుల్లో ఆమె ప్రగాఢమైన ముద్రవేశారు.

సినీరంగానికి రాకముందే ప్రఖ్యాత సంగీత దర్శకులు ఆదినారాయణరావుని వివాహమాడారు. గొల్లభామ (1947)తో చిత్రసీమలోకి అడుగుపెట్టి, 50 ఏళ్లలో దాదాపు 500 చిత్రాల్లో భిన్న పాత్రల్ని పోషించిన బంగారు తల్లి చివరిదాకా చెన్నయ్‌లోనే ఉన్నారు. తెలుగులోనే 350 పైచిలుకు చిత్రాల్లో నటించిన ఆమె నిర్మాతగా పలు భాషల్లో 27 చిత్రాలు అందించారు. అనార్కలి (1955), సువర్ణసుందరి (1957) చెంచులక్ష్మి (1958) జయభేరి (1958) చిత్రాలతో ఫిలిం ఫేర్, ప్రతిష్టాత్మకమైన రఘుపతి వెంకయ్య (2005), రామినేని (2006) అక్కినేని (2006) పురస్కారాలతో పాటు నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ కూడా అందుకున్నారు. 1946 భోగి పండుగరోజున చెన్నపురిలో అడుగుపెట్టిన అంజలీదేవి సరిగ్గా అదేరోజు (2014)న స్వర్గపురికి చేరుకోవడం యాదృచ్ఛికం. ఆ మహాతార అంజలికి నిత్య స్మరణాంజలి. ●



# దివ్య భారతనారీ విజయోస్తు!! స్త్రీ జీవిత భద్రతే దేశభద్రత!!

అర్ధరాత్రివేళ స్త్రీ నిర్భయంగా రోడ్డుమీద వెళ్ళ కలిగిననాడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లన్నారు మహాత్మాగాంధీ. దేశంలోని ఉత్తర ప్రాంతంలో హిందూ ముస్లిముల మధ్య హోరాహోరీ పోరాటం జరుగుతున్నపుడు, నెహ్రూ, ఇందిరాగాంధీ వెళ్ళడం జరిగింది. ఎవరో ఇందిరాగాంధీ చేయిపట్టుకున్నాడని నెహ్రూ వాణ్ణి చాచి లెంపకాయ కొట్టారు. అలా ఢిల్లీ శివార్లలో నిర్భయ్ బస్సులో వెడ్తున్నపుడు అత్యాచారం చేసినవాణ్ణి నలుగురు చాచిపెట్టికొడితే హంతకుల ఆట గట్టేది. అయినా దేశంలో ఆమె హత్యా నేరమే బయటకొచ్చిందిగానీ, దేశంలో యిలా నిముషానికి ఎన్ని నేరాలు జరుగుతున్నాయో! ప్రస్తుతం పట్టపగలే ఘోరమైన నేరాలు జరుగుతున్నాయ్. అధికార నాయకులుగానీ, ప్రతిపక్షనాయకులకుగాని ఇవేఁమి అక్కర్లేదు.

వీరు దేశనాయకులు? ఈ దేశం యెక్కడకు పోతుందో ఎవరిక్కావాలి!

## షోడశ కళల్లో స్త్రీ కూడా ఒక కళే!

ఆధునికి అలంకరణలు అంగాంగ ప్రదర్శనము అర్ధనగ్న అలంకరణమూ స్త్రీ మనుగడకు ప్రమాదకరమని నిషేధించారు. అలంకరణం అంటే అలంకరించుకోవడం, అలంకృత శృంగారం అని కూడా చెప్పుకోవచ్చు. చతుషష్టికళల్లో ఈ అంశాన్ని పద్నాల్గు కళల కింద విశ్లేషించారు. ఇవే భారత స్త్రీని అష్టైశ్వర ప్రదాయినిగా తీర్చిదిద్దుతాయ్. స్త్రీలు అలంకరించుకొనే కళలు ఐదు. పుష్పసంబంధమైనవి. గంధలేపనం, భృగిట బొట్టు, పాదాలకు పసుపు పారాణి ధారణ ప్రదానం. స్నానంలో ముఖభాగమున పసుపురాసుకుని స్నానం చేస్తే ఆమోము పసిడి కళలోడుతూంటుంది. అలంకరణ అనేది దేశ, కాలాలను బట్టి, సంప్రదాయాలను బట్టి, సందర్భాలను బట్టి, సంస్కారాన్ని బట్టి మారుతుంటుంది. మంచి సంస్కారం అలవరుచుకోవాలి!



## మన పురాణాలు స్త్రీని శక్తిస్వరూపిణిగా కీర్తిస్తున్నాయి

– కె. మల్లికార్జున, బళ్లారి


మన పురాణాలు స్త్రీని శక్తిస్వరూపిణిగా కీర్తిస్తున్నాయి. మహదేవుడు, మహేశ్వరుడు, పరమేశ్వరుడు, సదాశివుడు, విశ్వేశ్వరుడు అయిన శివుడు కూడా శక్తితో కలిసి ఉన్నప్పుడే సమర్ధుడని మన పురాణాలు చెబుతున్నాయి. అందుకే శివుడు అర్ధనారీశ్వరుడయినాడు. స్త్రీని ప్రకృతి స్వరూపిణి. ప్రకృతి లేకపోతే సృష్టిక్రమమే లేదని పురాణాలు చెబుతున్నాయి. ఆదిపరాశక్తి తన అంశజ్ఞులుగా– వాణి, లక్ష్మి పార్వతులను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు దేవేరులుగా అనుగ్రహిస్తూ, వారిని ఎట్టి పరిస్థితులలోనూ బాధపెట్టరాదని, ఒకవేళవారిని బాధపెడితే, తనకు ఆగ్రహం కలుగుతుందని పురాణాలలో పేర్కొనబడింది. ఈ హెచ్చరిక కేవలం త్రిమూర్తుల వరకే పరిమితం కాదు. యావత్ పురుష ప్రపంచానికి వర్తిస్తుంది. భారతీయ సంప్రదాయం ప్రకారం ఏ గృహంలో స్త్రీ కన్నీరు పెడుతుందో ఆ ఇంటిలో సిరిసంపదలు తొలగిపోతాయి. స్త్రీకి కష్టం కలిగించినవారు దాని పర్యవసానంగా తీవ్ర శిక్షలు, నిందలు అనుభవించాల్సి ఉంటుంది. ద్వాపరయుగంలో ద్రౌపదిని నిండు సభలో దుర్భర అవమానానికి గురిచేసిన ధృతరాష్ట్ర తనయుడైన దుర్యోధనుడు, దుశ్శాసనుడు, త్రేతాయుగంలో సీతను చెరపట్టిన లంకాధీశుడైన రావణుడు సర్వనాశనమయ్యారు. అహల్య శీలాన్ని శంకించిన గౌతమమహర్షి, ఆమెను శిలగా మార్చగా బహుకాలం ఒంటరి జీవితం గడపవలసి వచ్చింది. పలు నిందలు మోయవలసి వచ్చింది. అహల్యకు శాపవిమోచనం కలిగించిన శ్రీరాముడు రావణుని సంహరించిన తరువాత అయోధ్యకు వచ్చి, పట్టాభిషిక్తుడైన పిమ్మట ఒక చాకలి మాటలకు సీతను పరిత్యజించినందుకు పరమాత్ముడు అయినప్పటికీ పలు నిందలు పడాల్సివచ్చింది.

అసమాన శక్తిస్వరూపిణిగా స్త్రీని రుజువుచేసే పతివ్రతకథలు ఎన్నోపురాణాలలో గమనిస్తున్నాము. అనసూయ త్రిమూర్తులను పసిబిడ్డలుగా మార్చివేసింది. సుమతి సూర్యోదయాన్ని నిలిపివేసింది. సావిత్రి అనితర సాధ్యంగా యముని వెంబడించి తన ప్రాణాలను తిరిగి తెచ్చుకుంది. సులోచన తన పాతివ్రత్యమహిమతో ఇంద్రజిత్తు ప్రాణాలు కాపాడింది. ఇలా ఎన్నో ఉదాహరణలు పురాణాలలో ఉన్నాయి

'పాతివ్రత్యం' అంటే అదేదో భర్తకు బానిసగా బ్రతకటం అనే దురభిప్రాయంతో కొందరుంటారు. అది నిజంకాదు. భర్తకు తాను అర్ధ ప్రాణం. అందుకే ప్రాణేశ్వరుడని సంబోధిస్తారు. ప్రాణం అంటే ఎవరికైనా తీపే. పురుషాధిక్యత కేవలం ఒక మానసిక వ్యాధి. అనేక వ్యాధులకు మూలకారణం భార్యగా తన జీవితంలోకి వచ్చిన మహిళను బానిసగా భావించి, హింసలకు గురిచేసే భర్తను నరరూప రాక్షసుడిగా సమాజం భావిస్తుంది. జీవన సహచారిని సమభావంతో చూడడం, స్నేహంగా ప్రవర్తించటం ఉత్తమ వ్యక్తిత్వ లక్షణం. కాబట్టి స్త్రీని అబలగా కాక శక్తి స్వరూపిణిగా, గృహలక్ష్మిగా భావించడమే ఉత్తమ గృహస్థ ధర్మం. అయితే భర్త భార్యపై అధికారమున్నట్లు హత్య చేయడం జరుగుతున్నది. అతడికా హక్కు ఎవరిచ్చారని చెప్పుతో కొట్టి అడగండి.

ధర రూ. 1000/- మాత్రమే
**ఇంద్రజాల తాయత్తు** Indrajal Thayath

ఇంద్రజాల మొక్కలు అరుదుగా లభించే సముద్రపు మొక్కలు. పేరుకు తగినట్లే ఈ మొక్కలకు అద్భుత శక్తులున్నాయి. దీని ప్రస్తావన, శక్తి గురించి రావణ సంహిత, విశ్వసార, దావరతంత్ర మొదలగు అనేక పవిత్ర గ్రంథాలలో వివరింపబడివుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే ఆర్థిక ఇబ్బందులు ఒక కొలుక్కి వస్తాయి. మొండి బాకీలు వసూలౌతాయి. ఎప్పడో తర్వాత రావలసిన పదవి, ప్రమోషన్, ధనలాభం ఇప్పడే దక్కుతుంది. రాజకీయనాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, వ్యాపారస్థులు, విద్యార్థులు, అవివాహితుల ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే వారి జీవితంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి కలిగిస్తుంది. ఈ తాయత్తు ధరించిన వారిపై ఎవరూ చేతబడి చేయలేరు.




– ముల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం
Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam
Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
*T&C Apply
Ph. : 044-24837505, 09840259871
Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra

# నేపాల్ దేవతల భూమి - జనకమహారాజు పుట్టిన భూమి సీతమ్మ తల్లి పుట్టిన భూమి



అశోకుని పాలనలో నేపాల్ ఎంతో అభివృద్ధిని సాధించింది. నేపాల్ రాజుల మహేంద్రకు పూర్వుల కాలంలోని రాజులు శృంగేరి శంకర పీఠం భక్తులు. రాజ్యాధికారం కోల్పోయిన నేపాల్‌రాజు కలకత్తాలో ప్రవాసం గడిపారు. శృంగేరి జగద్గురువులు వారికి మంగళాశాసనంగా అభయపత్రం తమ ప్రతినిధి ద్వారా రాజపీఠం మీకే వస్తుందని తెలియజేశారు. అలాగే ఆ రాజు తిరిగి రాజపీఠం అధిరోహించడం, కృతజ్ఞతగా శృంగేరి జగద్గురువులను దర్శించి శారదాదేవి ముంగిట పాల రాతితో నేలనొక నెలవంకగా తీర్చిదిద్దడం- నేను శృంగేరి క్షేత్రం దర్శించినపుడు- ఆ పాల రాతి నేలను చూచి పరవశించడం- నా స్మృతి పథంలో నిలిచిపోయాయి. వారికి 'ఆదిశంకర భగవత్పాదులు ప్రతిష్ఠించిన శృంగేరి పీఠం అంటే భక్తీ ఎక్కువ. శృంగేరీ పీఠాధిపతులు, విద్యారణ్యుల నుంచీ తెలుగువారే పీఠాధిపత్యం వహించడం వింటూంటే నాకు ఆనందం పులకరిస్తుంది.

నేపాల్‌లో తెలుగు బ్రాహ్మణ కుటుంబాలున్నాయి. రెండు పర్యాయములు ఖాట్మండు వెళ్లినపుడు పశుపతినాథ ఆలయం దర్శించాను. ఆలయంలోని లింగం చతుర్ముఖాలతో ఉంటుంది. రాజులను తక్క ఎవరినీ అంతరాలయంలోనికి రానీయరు అలాటిది నేను అంతరాలయంలోకి వెళ్ళి శివలింగ చతుర్ముఖాలను దర్శించి ఆ ఆలయ అర్చకులు ప్రసాదించిన రుద్రాక్షమాలను ధరించడం- ఆ ఆలయ ప్రాంగణం లోని ధర్మశాలలో మూడు రాత్రులు ఉండడం పుష్పగిరి శంకరాచర్య శ్రీ అభినవోద్దండ భారతీస్వామి అనుగ్రహమే కారణం. ఆయనతో బాటు ఓ వేకువజామున నాలుగు గంటల సమయంలో ఎత్తైనపర్వత శిఖరంపై సూర్యోదయం దర్శించడం ఇంకా అదృష్టం. ఎర్రగుమ్మడి పండులా, ఉల్లిపూరేకులా వికసించిన మందారంలో ఎంతగా అందంగా ఉన్నాడో, ఈ దృశ్యాన్నే అండమాన్ దీవుల్లోని పోర్ట్ బ్లెయిర్‌లోని టూరిజం హోటల్నుంచీ చూసాను. ఎన్టీరామారావుగారి చిత్రం షూటింగ్‌కు ఒకసారి శ్రీశ్రీశ్రీ పుష్పగిరి జగద్గురువులతో ఒకసారీ నేపాల్ రెండు పర్యాయములు దర్శించాను. విషాదం ఏమంటే రాజవంశంలోని ఓ దుష్ట కుమారుడు రాజదంపతుల్ని కరాల్చి రాజవంశానికి చరమగీతం పాడడటం. హిందూ సామ్రాజ్యం రాజకీయ నాయకులు చొరబడటం మహా దారుణం.

నేపాల్ ప్రజలు శ్రమజీవులు. ప్రకృతితో మమేకమై జీవిస్తారు. ఇంటి పరిసరాలలో వందగజాల స్థలాన్ని కూడా వదలిపెట్టరు. కూరగాయలు పండిస్తారు. ఆడవాళ్లు మగవాళ్లకు ధీటుగా పనిచేస్తారు. బరువులు మోస్తారు. స్థూలకాయులు ఇక్కడ కనిపించరు. పర్వతాలతో ఎగుడు దిగుడు నేలలు కావడంతో దైనందిన పనులే మంచి వ్యాయామం. మహాభారత, రామాయణ గ్రంథాల్లోని పాత్రల పేర్లే ఇక్కడివారికి ఉంటాయి. పాండవులలో నాలుగోవాడు నకులుడి పేరుతో చాలామంది ఇక్కడ ఉంటారు. జనక్‌పూర్ ఎయిర్‌పోర్టు, గౌతమబుద్ధ ఎయిర్‌పోర్టు, భరత్‌పూర్, భరత్‌నగర్ ఎయిర్ పోర్టులు, ఖాట్మండులో త్రిభువన ఎయిర్‌పోర్టు ఇలా ప్రతి చోటా హిందూ పేర్లే గోచరిస్తుంటాయి 75 జిల్లాలున్న ఈ దేశంలో 50 విమానాశ్రయాలున్నాయి.

## జీవనశైలి!

నేపాలీయులు ప్రతి ఒక్కరూ ఉదయం గుడికివెళ్లి దేవుని దర్శనం చేసుకుని నుదుట తిలకం దిద్దుకునే ఆచారం ఉన్నది. ఆ తర్వాతే ఏ పనులకైనా వెళతారు. ఇక్కడ బౌద్ధాలయాలు, శైవాలయాలు, వైష్ణవాలయాలు కూడా ఉన్నాయి. ఇక్కడ చలి ఎక్కువనే చెప్పాలి. వీళ్ల వస్త్రధారణ మన ఉత్తరాది రాష్ట్రాలను పోలి ఉంటుంది. ముఖ కవళికలు కాశ్మీరులను పోలి ఉంటాయి. పొరుగువారిని భయ్యా, భాయా సాబ్ అని గౌరవంగా, ఆప్యాయంగా పలకరిస్తారు. నేపాలీయులుకు భారతీయులంటే చాలా ఇష్టం. ఇక్కడి జనక్‌పూర్ జనకుడు పాలించిన ప్రదేశం అనీ, సీతపుట్టిన ఊరనీ చెబుతారు. సీతమ్మ మా ఆడపడుచు, రాముడు భారత్‌లో పుట్టి నేపాల్‌కి అల్లుడయ్యాడు. భారత్ మా అల్లుడిగారి దేశమని పెద్దవాళ్లు అంటారు. అందరూ చక్కటి హిందీ మాట్లాడుతారు.

## పాడి పంట ప్రధానం!

పాడిపంటలు ఇక్కడి ప్రధానవృత్తులు. పాలు, పాల ఉత్పత్తులు బాగా చవక. వ్యవసాయక్షేత్రాలలో గోధుమలు, వరి, పసుపు పండిస్తారు. చిన్న మడుల్లో క్యాబేజీ, క్యాలీఫ్లవర్, బంగాళాదుంప వంటి పంటలు పండిస్తారు. శాకాహారులు ఎక్కువ. ఇక్కడ ప్రఖ్యాతి గలిగించే మరో విషయం. ఇక్కడ ఎవరికీ బి.పి, షుగర్ వ్యాధులు ఉండవు. ఈ ప్రదేశం కొండలమయం కావడంతో వాహనాల మీద ఆధారపడడం కంటే కాలినడకన వెళ్లడం వీరికి యిష్టం. భాగమతి నదితీరాన ప్రసిద్ధిగన్న పశుపతి నాథ ఆలయం ఉంది. ఆలయం వెనుక ఒక ఘాట్‌లో శవదహనాలు చేసి అస్తికలను భాగమతి నదిలో కలిపితే మోక్షం ప్రాప్తిస్తుందంటారు. పశుపతి నాథ ఆలయం బయట ప్రభుత్వం నిర్వహిస్తున్న దుకాణాల్లో పంచముఖి, త్రిముఖి, ఏకముఖి ఇలా ప్రత్యేకమైన రుద్రాక్షలు తక్కువ ధరలో దొరుకుతాయి.

* నేపాల్ కరెన్సీ 'నేపాలీస్ రూపీ', ఒక నేపాలీస్ రూపీ మన కరెన్సీలో 61 పైసలు. మన రూపాయి నేపాల్ కరెన్సీలో దాదాపుగా 1.56 రూపాయలు.
* ఉత్తరాన చైనా, దక్షిణం, తూర్పు, పశ్చిమాల్లో భారత దేశం (ఉత్తరఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్‌బెంగాల్, సిక్కిం రాష్ట్రాలు) నేపాల్ సరిహద్దులు.
* మౌంట్ ఎవరెస్టుతోపాటు ప్రపంచంలోని పది ఎత్తైన శిఖరాల్లో ఎనిమిది నేపాల్‌లోనే ఉన్నాయి. ఎవరెస్టు శిఖరాన్ని నేపాలీభాషలో సాగర్‌మాత అంటారు.

# సర్వపాపహరణం... క్షీరారామం మా పాలకొల్లు పాలకొలను

## నేను పాలకొల్లులో పెరిగినవాణ్ణి కావడం నా అదృష్టం



శ్రీ మహావిష్ణువు స్వయంగా ప్రతిష్ఠించిన ఈశ్వరాలయం పంచారామక్షేత్రం. పాలకొల్లులోని శ్రీ క్షీరరామలింగేశ్వరస్వామి క్షేత్రం. ఈ ఆలయంలోని స్వామిని భక్తి శ్రద్ధలతో కొలిస్తే సర్వపాపాలు తొలగి ముక్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. తొమ్మిది అంతస్థులతో 125 అడుగుల ఎత్తుతో నిర్మించి పెద్ద గోపురం ఎంతో ఉన్నతమైనది. చాళుక్యుల కాలంలో నిర్మించిన పురాతనమైన క్షేత్రం.

**స్థలపురాణం:**

తారకాసారుడు అనే రాక్షసుడు శివుడి గురించి ఘోరతపస్సు చేసి శివుని కుమారుని చేతిలో తప్పమరెవ్వరి చేతిలోనూ మరణం లేనట్లు వరాన్ని పొందాడు. ఆ వరగర్వంతో దేవతలను, ఋషులను వేదించసాగాడు. దేవతలు, రాక్షసుల క్షీరసాగ మధన సమయంలో ఉద్భవించిన తెల్లని అమృత లింగాన్ని తారకాసురుడు అపహరించి దానిని తన కంఠహారంలో ప్రాణరక్షగా ధరించాడు. అంతటితో ఆగకుండా శివుని నుంచి పొందిన వర బలంతో దేవలోకంపై దాడిచేసి దేవతలను బాధించాడు. తారకాసురుడి బాధలు భరించలేని ఇంద్రాది దేవతలు బ్రహ్మ దగ్గరకి వెళ్లి, తారకాసురుడి బారి నుంచి తమను రక్షించమని వేడుకొన్నారు. శివపార్వతులకు జన్మించిన కుమారస్వామి తారకాసురుడిని వధిస్తాడని బ్రహ్మ వారికి తెలియజేసాడు. తారకాసురుడి వధ రహస్యం తెలుసుకున్న కుమారస్వామి యుద్ధం చేసి, ఆ రాక్షసుడి కంఠంలోని అమృత లింగాన్ని బాణంతో చేధిం చాడు. ఆ అమృతలింగం పంచఖండాలై దివ్యకాంతులు వెద జల్లుతూ ఐదు దివ్య ఆరామస్థలాల్లో పడింది.




అలా ఆవిర్భవించిన శివుని పంచముఖ స్వరూపాలే పంచారామక్షేత్రాలు. అమృతలింగం శిరోభాగం వశిష్ఠ గోదావరి తీరంలో పశ్చిమంగా క్షీరారామంలో కొలువయింది. శ్రీ క్షీరారామం లింగేశ్వరస్వామి ప్రతిష్ఠ సమయంలో శ్రీ మహావిష్ణువు, స్వామి మహత్యాన్ని స్వయంగా వివరించాడు. స్వామి దర్శన భాగ్యంతో సకల పాపాలు హరిస్తాయనీ, కోర్కెలు నెరవేరుతాయని శ్రీ మహావిష్ణువు సెలవిచ్చాడు. క్రీ.శ. 892 - 922 ప్రాంతంలో మొదటి చాళుక్య భీముడు పంచారామక్షేత్రాలు నిర్మించాడు. వాటిల్లో ఒకటైన ఈ ఆలయానికి వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది.

ఉపమన్యుడనే బాలభక్తుడు పాలకోసం శివుడిని ప్రార్థించగా, ఆ స్వామి కరుణించి తన త్రిశూలంతో ఇక్కడి నేలపై గుచ్చాడు. అలా గుచ్చినప్పుడు భూమిలోంచి క్షీరం (పాలు) ఉబికి వచ్చాయి. కావున ఇది క్షీరపురం అయింది. కాలక్రమేణా పాలకొలను కాస్త పాలకొల్లుగా మారింది.

క్షీరా రామంలో వెలసిన శ్రీ క్షీరరామలింగేశ్వరుని విగ్రహం తెల్లగా పాలవలే మెరుస్తూ ఉంటుంది. రెండున్నర అడుగల ఎత్తు ఉన్న ఈ శివలింగంపై నొక్కులు నొక్కులు ఉంటాయి. ఈ నొక్కులు కుమారస్వామి అమృతలింగాన్ని ఛేదించినప్పుడు తగిలిన బాణం దెబ్బలుగా చెబుతారు. ప్రతీ సంవత్సరం ఉత్తరాయణ, దక్షిణాయన కాలాల్లో సూర్యోదయపు సమయాల్లో సూర్యుని కిరణాలు పెద్ద గోపురం రెండో అంతస్తు నుంచి క్రమంగా ప్రకారాల మధ్యగా శివలింగంపై ప్రసరించడం క్షీరారామం విశేషం. ఈ కిరణాలను దర్శించడానికి భక్తులు దూరప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తారు. ●

**పాలకొల్లు ధర్మపరులైన ఆర్యవైశ్యుల ఆవాసం. కళలకు పుట్టినిల్లు. సాహితీ కాణాచి, ఇక్కణ్ణుంచే వైశ్యుల ప్రేరణ, ప్రోత్సాహంతో కవులు, కళాకారులు ఉద్భవించారు. 1950-60 దశకంలో తెలుగు సినిమారంగం రచయితలూ, కళాకారుల ప్రవేశంతో విలసిల్లింది. చినగోపురం వీధిలో మొదట వైష్ణవాలయం ఉన్నది. ఆ వీధి వీధంతా వైశ్యులూ! వైశ్యుల ధర్మసత్రాలే.**

**పాలకొల్లుకు 2 కిలోమీటర్ల దూరంలో మా స్వగ్రామం వరిధనం ఉన్నది. అది జమీందారీ గ్రామం. ఆ గ్రామంలో ఒకనాటి జమీందారులం మేమే! ఇప్పుడక్కడ మాకు ఎకరా నేల లేదు. ఇల్లు లేదు. ఊరి నడుమ మా తాతగారు గోటేటి సుబ్బారాయుడుగారు కట్టించిన శ్రీరామలింగేశ్వరాలయం ఉన్నది. అప్పట్లో మా తాతగారు కాశీనుంచి శివలింగం తెచ్చి ప్రతిష్ఠించారు. ఆ లింగం అద్భుతంగా ఉంటుంది. ఇప్పటికీ అక్కడ స్వామివారికి పాంచరాత్ర కల్యాణం జరుగుతుంది. మా తాతగారిచ్చిన ఆలయానికి మాగాణీ భూములున్నాయ్.**




## నేపాల్ దేవతల భూమి

* నేపాల్ ప్రజల్లో 90 శాంతం హిందూ బౌద్ధమతాలు. మిగిలిన పది శాతం ఇస్లాం, కిరత్, క్రైస్తవం, ఏనిమిజం మతాలవారున్నారు.
* నేపాల్ రాజధాని ఖాట్మండు.
* నేపాల్ అంటే మనకు రాజు బీరేంద్ర, రాజభవనంలో కాల్పులు గుర్తొస్తాయి. ఇప్పుడా భవనం పోలీస్ నియంత్రణలో ఉంది. పర్యాటకులను లోపలికి అనుమతిస్తారు. ఫోటోలు తీయనివ్వరు.
* పఠాన్.. ఇక్కడి ఆలయాలను క్రీ.పూ. మూడవశతాబ్దిలో అశోకచక్రవర్తి కట్టించాడు. కృష్ణుడి ఆలయం, మహాదుర్గ ఆలయం తప్పక చూడాల్సినవి. లలిత్‌పూర్ అంటే ఇదే. భారతీదేవి ఆలయం. దేవీ జలపాతం. బుద్ధుడు పుట్టిన లుంబినీ వనం నేపాల్‌లో ప్రత్యేక ఆకర్షణలు. మనోకామ్న దేవతకు మొక్కితే మనసులో కోరుకున్న కోరికలు తీరుతాయని విశ్వాసం. నేపాల్ ఆలయాల్లో కొబ్బరి కాయ కొట్టరు. అసలిక్కడ కొబ్బరిచెట్టే ఉండదు.
* భక్తాపూర్‌లోని ఆలయాలు తొమ్మిదవద శతాబ్దిలో రాజా భూపేంద్ర మల్ల నిర్మించాడు. అద్భుతమైన దేవాలయాల సముదాయం ఈ ప్రదేశం. ఆలయ నిర్మాణశైలి రీత్యా తప్పక దర్శించదగిన ప్రదేశం. ఇది యునెస్కో గుర్తించిన ప్రపంచ వారసత్వ సపంద.
* చెంగుగ్రామంలో చెంగు నారాయణ దేవాలయం ఉంది. ఇది నేపాల్‌లోని పురాతన ఆలయం.
* పోఖ్రా... ఖాట్మండుకు 200 కి.మీ.లు సేథీ గండకీ నది తీరాన ట్రెకింగ్‌కు అనువుగా ఫెవా సరస్సులో రాఫింగ్ వంటా సాహసాల జోన్ ఇది.
* దక్షిణకాళి పురాతనమైన దేవాలయం. ఖాట్మండుకు 22 కి.మీ. దూరంలో ఉంది. బౌద్ధనాథ దేవాలయం పదకొండు కిలోమీటర్ల దూరాన ఉంది. స్వయంభూనాథ్ అతి పెద్ద బౌద్ధాలయం. దీనిని మంకీ టెంలపుల్ అని కూడా అంటారు. రెండు వేల ఏళ్ల కిందట ఈ ఆలయాన్ని రాగితో నిర్మించడం విశేషం. ●

# అలుపెరగని సంపాదకులు

**పాత్రికేయ వృత్తిపట్ల అంకితభావం కలిగిన పాత్రికేయుడిగా పనిచేయటం అప్పటి ఇప్పటి కాలమాన పరిస్థితుల్లో – ఒక అసిధారా వ్రతం. 85 ఏళ్లు దాటిన ఇద్దరు తాము నమ్మిన ప్రమాణాలతో ఇంగ్లీషులో రెండు పత్రికలు నడుపుతున్నారు. ఒకటి– 'త్రివేణి' త్రైమాసిక పత్రిక.మరొకటి – 'న్యూ స్వతంత్ర టైమ్స్' మాసపత్రిక. 'త్రివేణి సంపాదకుడి వయస్సు 91 ఏళ్ళు. 'న్యూ స్వతంత్రటైమ్స్' సంపాదకుడి వయస్సు 85 ఏళ్లు. అయినా ఆ వయోభారం వల్ల వాళ్ల జ్ఞాపక శక్తి క్షీణించనూ లేదు. వాళ్ల సామర్థ్యానికి వన్నె తగ్గనూ లేదు. ప్రతి యువత తెలుసుకోదగ్గ ఆ ఇద్దరు పత్రికా సంపాదకుల కులసామ్రాట్‌లు.**

## ఐ.వి. చలపతిరావు



ఐ.వి. చలపతిరావు

'త్రివేణి' ఇంగ్లీషు పత్రికకు 85 ఏళ్లు. దాని ప్రధాన సంపాదకుడికి 91 ఏళ్లు.

అంటే ఆయన అప్పట్నుంచీ జర్నలిజంలో ఉన్నారా!!! లేరు. కానీ, ఆయన జర్నలిజంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. దేశవిదేశాల్లోని చాలా కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు, విద్యా సంబంధిత శిక్షణా సంస్థలకు, రామకృష్ణ మఠ్ వంటి స్వచ్ఛంద సంస్థలకు, ప్రచురణకర్తలకు, విద్యావిషయక పుస్తకాలు చదివే పాఠకులకు, ప్రముఖుల జీవిత చరిత్రలు చదివేవారికి ఆయన సుపరిచితం– ఆయనే ఐ.వి. చలపతిరావు.

సాధారణ లెక్చరర్‌గా ఆయన వృత్తి జీవితం ఆరంభమయినా విద్యా సంబంధమైన విషయాలపట్ల ఆయనకున్న అవగాహన, పరిజ్ఞానం చూసి, రాష్ట్రంలోని, దేశంలోని చాలా విశ్వవిద్యాలయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రవేట్ సంస్థలు ఆయన సేవలను దశాబ్దాలుగా వినియోగించుకున్నాయి. రాష్ట్రం ప్రభుత్వంలో Director of Public Instruction గా 1978లో పదవీ విరమణ చేశాక Central Institute of English & Foreign Languages వంటి సంస్థల్లో ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ఈ అంశాల పట్ల ఆయనకు ఎంత మక్కువంటే "ఈ వయస్సులో (91) ఎలా వెళ్లగలుగుతున్నారన్న ప్రశ్నకు.. "స్టేజీ దాకా వీల్ ఛెయిర్‌లో వెడతాను. ఇబ్బందేం లేదు" అంటే అదేమీ పెద్ద పట్టించుకోవాల్సిన సమస్య కాదన్నట్లు తేలిగ్గా చెప్పేస్తారు.

మీకు జర్నలిజంతో అనుబంధం ఎలా ఏర్పడిదంటే.. "కాలేజ్ మ్యాగజైన్‌కు వ్యాసాలు రాసేవాడిని. తరువాత లాహోర్ (విభజనకు ముందు) నుండి 'ట్రూ కన్‌ఫెషన్స్' అనే పత్రికకు కథలు రాసేవాడిని. కరాచీనుండి వెలువడే 'ఎలక్ట్రో న్యూస్' అనే పత్రిక సైంటిస్టులకు సంబంధించిన వ్యాసాలు నాచేత రాయించుకునేది. అలా మొదలయింది" అని చెప్పారు. 30కిపైగా పలు అంశాలపై పుస్తకాలు, పలువురి ప్రముఖుల జీవితచరిత్రలు రాశారు. ఆయన భాష, శైలి ఆయన బలం.

మరి 'త్రివేణి' పత్రికతో అనుబంధం ఏమిటి? "మహాత్మాగాంధీ క్రమంతప్పకుండా చదివిన పత్రిక ఇది. దాని సలహామండలి అధ్యక్షులుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉండేవారు. జవహర్‌లాల్ నెహ్రూ, సరోజినీ నాయుడు, హరీంద్రనాథ్ చటోపాధ్యాయ, రాజగోపాలచారి, అరబిందో వంటి ప్రముఖులు వ్యాసాలు రాసేవారు. అనేక సంస్కరణోద్యమాలకు శ్రీకారం చుట్టిన అమూల్యమైన వారసత్వ సంపదవంటి తొలినాటి పత్రికలు చాలామటుకు అంతరించిపోగా ఒకటో అరో మిగిలాయి. వాటిలో త్రివేణి. కోలవెన్ను రామకోటేశ్వరరావు మద్రాస్‌నుండి ప్రారంభించిన ఈ పత్రికను ఎలాగయినా బతికించుకుందామన్న తపనలో ఇది బెంగుళూరు, మద్రాస్, బందర్‌ల మీదుగా 1991లో హైదరాబాద్‌కు చేరింది. దీన్ని ఎలాగయినా నిలబెట్టాలని ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి నడుపుతున్నారు, ప్రభుత్వపరంగా కాస్త సహాయం ప్రకటనల రూపంలో అందితే మామీద కాస్త భారం తగ్గుతుంది. అయినా వాటికోసం చూస్తూ నిరాశపడి నాణ్యత, ప్రమాణాల విషయంలో రాజీపడదలచుకోలేదు. అందుకే నా తదనంతరం కూడా ప్రభావంతో ప్రచురితమయ్యే ఏర్పాటు చేస్తున్నా.." అంటారు 'త్రివేణి' సంపాదకులు శ్రీ ఐ.వి. చలపతిరావు. నిజానికి చలపతిరావుగారు ఒక మంచి విద్యావేత్తయినా, ఒక మంచి పత్రిక, మంచి విలువలను ప్రబోధించే, విజ్ఞానాన్ని పంచే పత్రికను పూర్వవైభవంతో బతికించుకోవాలన్న ఆయన తపన, నిబద్ధతను చూస్తే నూటికి నూరు శాతం.. కాదు వెయ్యిశాతం ఆయనలో ఒక నిఖార్సయిన పాత్రికేయుడి విశ్వరూపం కనిపిస్తుంది.

## పి. వామనరావు

సవాళ్లు పాత్రికేయులకు నిత్యకృత్యమయినా చరిత్రలో కీలకఘట్టాలుగా మిగిలిపోయే సంఘటనలకు సజీవసాక్షిగానేకాక, వాటిని లక్షమందితో పంచుకునే అత్యంత అరుదైన అవకాశం బహుకొద్దిమందికి మాత్రమే దక్కుతుంది. ఆ కొద్దిమందిలో కూడా ఒకరిద్దరికి ఆ అవకాశాలు పుష్కలంగా లభించాయి. అప్పటివారికేకాక, దశాబ్దాల తరబడి ఇప్పటివారి ప్రజానీకానికి పంచి పెడుతున్న పాత్రికేయులు శ్రీ పి. వామనరావు. 1947 జూలై నుండి ఇప్పటివరకు ఎత్తిన కలం దించకుండా పత్రికా క్షేత్రాన్ని సుసంపన్నం చేస్తున్న శ్రీ వామనరావు వయస్సు 85 సంవత్సరాలు. స్వగ్రామం కరీంనగర్, కార్యక్షేత్రం – హైదరాబాద్. మన రాష్ట్రంలోనే కాక, జాతీయస్థాయిలో అమిత గౌరవాభిమానాలను పొందిన పాత్రికేయులు, స్వాతంత్ర్య సమరయోధులు ఖాసా సుబ్బారావుగారి అల్లుడు. (ఖాసా సుబ్బారావుగారు జీవిత పర్యంతమూ పత్రికలతోనే గడిపారు.) పాత్రికేయ వృత్తి సౌరభాలనేకాక, ప్రజాసంబంధాలు నెరిపే ప్రభుత్వాధి కారిగా, కార్పొరేట్ యాజమాన్య సభ్యుడిగా, సంఘ సేవకుడిగా కూడా వామనరావు తన జీవితాన్ని పరిమళ భరితం చేసుకున్నారు.



పి.వామనరావు

నిజాంహయాంలో హైదరాబాద్ రాజ్యంనుండి దిహిందూ, ఆంధ్రపత్రికలకు విలేఖరిగా పత్రికా జీవితం ప్రారంభిం చారు. నిజాంకాలం నాటి రజాకార్ల అరాచకాలను, భారత్ పోలీస్ చర్యను, హైదరాబాద్ సంస్థాన విమోచన సమయంలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చిన కె.ఎం. మున్షీతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నారు. మిలటరీ గవర్నర్‌గా జెఎన్ చౌదరి పాలనను, ఆ తర్వాత వచ్చిన వెల్లోడి ప్రజా ప్రభుత్వం పాలనను, 1956నాటి ఆంధ్రప్రదేశ్ అవతరణను పాత్రికేయుడిగా ప్రపంచానికి నివేదించిన గొప్ప పత్రికా రచయిత. సాధారణ నిబంధనలకు, సంప్రదాయాలకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, చలనచిత్ర పర్యాటక శాఖకు డైరెక్టరుగా నియమితులయిన మొదటి, చివరి పాత్రికేయుడు. ప్రభుత్వానికీ, ప్రజలకూ, పత్రికలకూ వారధిగా నిలిచే ఈ శాఖ సంచాలకుడిగా ఆయన విధులు నిర్వర్తించే రోజుల్లోనే 1969 తెలంగాణా ఉద్యమం, 1972 నాటి జైఆంధ్ర ఉద్యమం, 1971లో భారత్ – పాక్ యుద్ధం జరిగాయి. దీనికి ముందూ తర్వాత ముగ్గురు ముఖ్యమంత్రుల దగ్గర, రాష్ట్రపతి పాలనలో గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్ దగ్గర వృత్తిపరమైన బాధ్యతలను విజయ వంతంగా నిర్వహించారు. భవాన్స్ జనరల్, డక్కన్ క్రానికల్ వంటి పలుపత్రికల్లో ఆయన విరివిగా, నిరాటంకంగా కాలమ్స్ రాశారు. తొలినాటి తెలుగు పత్రికల్లో మణిపూసగా భాసిల్లిన 'స్వతంత్ర', 'స్వరాజ్య' పత్రికల స్థాపక సంపాదకులైన తన మామగారు ఖాసా సుబ్బారావుగారి స్మృత్యర్థం 1986లో శ్రీవామనరావు, 'న్యూ స్వతంత్ర టైమ్స్' పత్రికను ప్రారంభించారు. ఇప్పటికీ ఈ ముదిమి వయస్సులో కూడా నిరాటంకంగా, ఉత్సాహంగా ఒంటిచేత్తో నడుపుకుంటూ వస్తున్నారు.

**(ఆంధ్రప్రదేశ్ పత్రికా వ్యాససారంగా...)**

## భీమారావ్ అంబేద్కర్‌కు నీరాజనం



అంతరాతని తనం తెలియని గుండెలు మనుషులకుండాలని
అడుగూ, బడుగూ వ్యత్యాసాల్లేని సమాజం కావాలని
అక్షరాస్యతతో అట్టడగు వర్గాలు ఎదగాలని
అందరికీ అభివృద్ధి ఫలాలు, అవకాశాలు సమంగా అందాలని
ఆత్మ సాక్షిగా ప్రతినేతా రాజ్యాంగాన్ని గౌరవించాలని
అధికారం పంచుకునేందుకు ఏ 'బడుగూ' అనర్హుడు కాదని
అంబరమంత ఆశయంతో అహర్నిశలు శ్రమించారు!
ఆనందం బలహీనులకూ అందాలని అనుక్షణం తపించారు!
అంబేద్కరా! అందుకో నీవు భారతజాతీ నీరాజనం
ప్రతిఒక్కరి అజ్ఞానం ఆవిరయ్యేలా ఆవహించు.

**(ఏప్రిల్ 14 – 'భారతరత్న' డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి)**